





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 21, డిసెంబర్, 2025




## మత్స్య అవతారంలో దర్శనమిచ్చిన స్వామివారు

భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి వైకుంఠ ఏకాదశి ఉత్సవాల నేపథ్యంలో శనివారం మొదటిరోజు శ్రీ సీతారామచంద్రస్వామి వారు మత్స అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతున్న స్వామి వారి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే డా, తెల్లం వెంకట్రావు పాల్గొని ఆ స్వామివారి ఆశీర్వాదములు అందుకున్నారు. 2వ పేజీలో...





IIలో

## జాతీయలోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి : పోలీస్ కమిషనర్



# మొండితనం కాదు..

## అది మధు బాబు ధైర్యం

- ధైర్యమే ఆయనకు మణిహారం
- నమ్మితే గెలిపిస్తాడు.. అంతే

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ : అందరూ ఆయనని మొండోడు అంటారు, కానీ అది ఆయన మొండితనం కాదు. తల్లిదండ్రులు ఆయనకు ఇచ్చిన ధైర్యం, గంగారం గ్రామంలో ప్రజల కోసం పరితపించే నాయకుడిగా, నమ్మిన వారి కోసం ప్రాణమిచ్చే మంచి మనిషిగా ప్రజల జేజేలు అందుకుంటున్నాడు దాసరి మధుమోహన్ రెడ్డి. అధికార, ప్రతిపక్ష నాయకులు ఎంత చెప్పినా వినకుండా తనని నమ్మిన కుటుంబం వైపు నిలబడి, రాజకీయ రంగంలో కలబడి, ప్రజల మనస్సు గెలుచుకుని గంగారం సర్పంచిగా కాకర్ల రేవతిని గెలిపించాడు.ప్రత్యర్థుల ఒత్తిడికి జడవకుండా , కష్టాల్లో ఉన్నవారికి “నేనున్నాను” అని భరోసా ఇచ్చే మనస్తత్వం కల మదుబాబు ,గ్రామాభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేసి, గ్రామం కోసం కోట్లాది రూపాయల స్వంత నిధులు అందించి , అందిస్తూ ప్రజలకు చేరువైనాడు.

2లో





IIలో

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్

## ప్రపంచ స్థాయి పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

## కష్టపడే వారికే పదవులు మంత్రి తుమ్మల



IIలో

## రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



2లో

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత కేవలం న్యాయస్థానాలకు, న్యాయవాదులకు మాత్రమే కాకుండా ప్రతీ ఒక్క పౌరునిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ స్పష్టం చేశారు. సమసమాజ స్థాపన, సమానత్వం, సామాజిక న్యాయం అనే లక్ష్యాలతో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగ విలువలను కాపాడుకోవడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం క్లబ్‌లో ఐ.ఎల్.పీ.ఏ జాతీయ అధ్యక్షురాలు కె.సుజాత చౌదంతి అధ్యక్షతన నిర్వహించిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) తెలంగాణ రాష్ట్ర ఐదవ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ

# మత్స్య అవతారంలో దర్శనమిచ్చిన స్వామివారు

మొదటి పేజీ తరువాయి

అనంతరం పురవీధుల్లో ఊరేగింపుగా మిథిలా స్టేడియంకు స్వామి వారి పల్లకిని తన భుజాల పై ఎత్తుకొని స్వామివారి సేవ కృపకు ఎమ్మెల్యే భాగస్వాములైనారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం కార్య నిర్వహణ అధికారికె, దామోదర్ రావు, మండల అధికారులు, దేవస్థానం అధికారులు, పట్టణ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని చూసి తరించారు.

# రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది

మొదటి పేజీ తరువాయి





భారత రాజ్యాంగం కేవలం చట్టాల సమాహారం మాత్రమే కాకుండా,దేశ ప్రజల జీవన విధానాన్ని దిశానిర్దేశం చేసే మహత్తర గ్రంథమని అన్నారు.సమాన హక్కులు, మానవగౌరవం,స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను ప్రజలందరికీ అందించాలనే సంకల్పంతో రాజ్యాంగం రచించ బడిందని వివరించారు.రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పునాదులుగా నిలుస్తున్నాయని, వాటిని కాపాడే బాధ్యత న్యాయవ్యవస్థతో పాటు సమాజంలోని ప్రతీ ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు.ముఖ్యంగా న్యాయవాదులు రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడం లో కీలక పాత్ర పోషించాలని సూచించారు.నేటి కాలంలో రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంపొందిం చాల్సిన అవసరం ఎంతో ఉందని,ఈ దిశగా ఇటువంటి రాష్ట్ర స్థాయి మహాసభలు న్యాయవాదుల మధ్య చర్చకు,ఆలోచనలకు,మార్గదర్శకత్వానికి దోహదపడతాయని జిల్లా జడ్జి తెలిపారు.న్యాయవృత్తిలో నైతిక విలువలు,సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ఈ తరహా సదస్సులు ఉపయోగ పడతాయని అన్నారు.ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు రాజ్యాంగం,న్యాయస్థానాల విధులు,చట్టాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని,భవిష్యత్తులో న్యాయవాదులు గ్రామస్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరముందని సూచించారు.అలా చేసినప్పుడే నిజమైన న్యాయసమాజం ఆవిర్భవిస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన ఐ.ఎల్.పీ.ఏ తెలంగాణ యూనిట్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ, న్యాయవాదుల హక్కులు,సమస్యలు,భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఐ.ఎల్.పీ.ఏ మరిన్ని సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టి న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరచాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సరిత, న్యాయమూర్తులు కిరణ్ కుమార్ కవిత, రాజేందర్, సుచరిత, రవికుమార్, వినయ్ కుమార్, సూరెడ్డి, లక్కినేని సత్యనారాయణ ఐ.ఎల్.పీ.ఏ తెలంగాణ బాధ్యులు శాంసన్, దేవరాజ్ గౌడ్, లక్ష్మీదేవి, సైనీ నాగేందర్,అదనం కామర్ పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ అధికారుల 'పీఆర్‌పీ' బకాయిల నిలిపివేత

### హైకోర్టు ఆదేశాలూ బేఖాతరు..

### వృద్ధాప్యంలో న్యాయం కోసం వృద్ధుల పోరాటం!




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి సంస్థను దశాబ్దాల పాటు తమ భుజస్కంధాలపై మోసి, లాభాల బాటలో నడిపించిన మాజీ అధికారులకు ఆ సంస్థే ఇప్పుడు అన్యాయం చేస్తోందిన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తమ చట్టబద్ధమైన హక్కు అయిన పీఆర్‌పీ (పెర్ఫార్మన్స్ రిలేటెడ్ పే) బకాయిల కోసం సుమారు 350 మంది రిటైర్డ్ అధికారులు 70 ఏళ్ల వృద్ధాప్యంలో కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గౌరవ హైకోర్టు తీర్పును, ప్రభుత్వ ఆదేశాలను సైతం లెక్కచేయని యాజమాన్య మొండి వైఖరిపై ఇప్పుడు సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

### 17 ఏళ్ల నిరీక్షణ.. తీరని బకాయిలు

2007 నుండి అమలులోకి వచ్చిన పే-రివిజన్ ప్రకారం అధికారులకు పీఆర్‌పీ అనేది జీతభత్యాల్లో అంతర్భాగం. కోల్ ఇండియా (సీల్) నిబంధనలను పాటించే సింగరేణి, 2007-08 నుండి 2013-14 వరకు రావాల్సిన ఈ నిధులను ఏళ్ల తరబడి తొక్కిపెట్టిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . రిటైర్ అయ్యి 17 ఏళ్లు గడిచినా, తమ సొంత నిధుల కోసం వృద్ధులు అర్థిస్తుండటం సంస్థ నైతిక విలువలను ప్రశ్నిస్తోంది.

### కోర్టు ధిక్కారానికి వెనుకాడని మొండితనం

న్యాయం కోసం 2022లో అధికారులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, ఫిబ్రవరి 2, 2024న కోర్టు బాధితులకు అనుకూలంగా స్పష్టమైన తీర్పునిచ్చింది. "బకాయిలను వెంటనే చెల్లించండి" అని ఆదేశించినా, ఏడాది గడిచినా యాజమాన్యంలో చలనం ఏకపోవటం విచారకరం . దీంతో విసిగిపోయిన రిటైర్డ్ అధికారులు ఫిబ్రవరి 2025లో 'కోర్టు ధిక్కార పిటిషన్' దాఖలు చేశారు. న్యాయస్థానం హెచ్చరించినా మారని సింగరేణి వైఖరి విస్మయానికి గురిచేస్తోంది.

### ఇంధన శాఖ ఆదేశాలూ బుట్టదాఖలే!

అక్టోబర్ 2025లో రాష్ట్ర ఇంధన శాఖ (ఎనర్జీ డిపార్ట్మెంట్) బకాయిలు చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, నిధులను విడుదల చేయకుండా కాలయాపన చేయడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని ప్రశ్నిస్తున్నారు . సంస్థకు రూ. 63 కోట్లు అనేది ఒక స్వల్ప మొత్తం అయినప్పటికీ, శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలనుకుంటున్న సీనియర్ సిటిజన్లకు ఇది ఆత్మగౌరవ సమస్యగా మారిందని చెప్పవచ్చు.

### మందుల కోసం ఎదురుచూపులు.. ఆవేదనలో కుటుంబాలు

బాధితుల్లో చాలామంది తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. "తా ము కష్టపడి లాభాల్లోకి తెచ్చిన సంస్థే, నేడు మా మందుల ఖర్చుల కోసం రావాల్సిన మా సొంత డబ్బులను ఇవ్వకుండా వేధించడం ఎంతవరకు ధర్మం?" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్యాయం ఆలస్యమవ్వడం అంటే న్యాయాన్ని నిరాకరించడమే అన్న నానుడి సింగరేణి విషయంలో అక్షరాలా నిజమవుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం తక్షణమే తన మొండివైఖరి వీడ నాడాలని. న్యాయస్థాన గౌరవాన్ని కాపాడుతూ, ఇంధన శాఖ ఆదేశాల మేరకు బాధితులందరికీ పీఆర్‌పీ బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్రాధేయపడుతూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పదవి విరమణ చేసి వృద్ధాప్యంలో కొట్టుమిట్టాడుతున్న రిటైర్డ్ అధికారుల ఆవేదనను యాజమాన్యం పట్టించుకుంటుందా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

# మొండితనం కాదు.. అది మధు బాబు ధైర్యం

మొదటి పేజీ తరువాయి



ఇవన్నీ ఆయనను ప్రజల నాయకుడిగా నిలిపాయి. పైసా, పైసా కూడబెట్టి గ్రామ అభివృద్ధికి అంకితం కావడం, అందరిలో ఒకడిగా మెలుగుతూ, ప్రతి కుటుంబానికి పెద్దలాగా నిలవడయి అదే మధు బాబు ప్రత్యేకత. గంగారంలో దాసరి మధుమోహన్ రెడ్డి విజయం అకస్మాత్తు కాదు%ొ% వెనుక ఉన్నది నిరంతర కృషి, నిబద్ధత, త్యాగం. సర్పంచిగా కాకర్ల రేవతి గెలుపులో మధుమోహన్ రెడ్డి చేసిన శ్రమ, చూపిన మార్గనిర్దేశం నేటి నాయకులకు ఒక ఆదర్శ పాఠం. గ్రామాభివృద్ధికి ఆయన ఓ బ్రాండ్ అంబాసిడర్ ప్రజల నమ్మకానికి నిలువెత్తు ప్రతిరూపం దాసరి మదుమోహన్ రెడ్డి. జయహో మదుబాబు అంటుంది గంగారం ప్రజానీకం.

# కొంతమంది అధికారులు వల్ల సింగరేణి కీర్తి పటిష్టలు దెబ్బతింటున్నాయి

### ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణిలో కొంతమంది అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుండడంతో సింగరేణి సంస్థ కీర్తిపశిష్టలు దెబ్బతింటున్నాయని ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు. రిటైర్డ్ అయిన కార్మికులకి లాభాల వాటా, పిఎల్ఆర్ బోనస్ అనగా దీపావళి బోనస్ ఇవ్వటానికి క్వాటర్ క్వాలీ చేయాలని నిబంధన ఇదివరకు ఎప్పుడు సింగరేణిలో లేదన్నారు. రిటైర్డ్ అయిన కార్మికుడు క్వార్టర్ ఖాళీ చేయకపోతే ఒక గ్రాట్యూటీ మాత్రమే ఇదివరకు ఆపేవారని, కాకపోతే ప్రస్తుతం అధికారులు అనుచరిస్తున్న వ్యవహార శైలి చూస్తే కొత్త నిబంధనలు అమలు చేయడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు.రిటైర్డ్ అయిన కార్మికులు క్వాటర్ ఖాళీ చేస్తేనే లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. ఏఐటీయూసీగా తాము దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, సింగరేణి సంస్థ యొక్క రూపాయలు గవర్నమెంట్‌కి కోట్లల్లో ఇస్తున్నారని విమర్శించారు. విద్యుత్ సంస్థల నుండి సింగరేణి సంస్థకు వచ్చే రు.40 వేల కోట్లకు పైగా బకాయిలు సంస్థకి వచ్చే నిధులను మాత్రం రాబట్టడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.సింగరేణి సంస్థ లేని జిల్లాలో కోట్లల్లో ఖర్చు పెడుతున్నారని, సింగరేణిలో సంప్రదాయంగా వస్తున్న పండగను నీరు కారుస్తున్నారని ఆరోపించారు. కార్మికులు ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యులతో వారి వారి ఏరియాలలో సింగరేణి అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటారని, కాకపోతే ఈ సంవత్సరం సింగరేణి అవతరణ దినోత్సవ పండుగకి మాత్రం సంస్థలో పైసలు లేవని కుంటి సాకులు చెబుతూ ఏరియా జిఎం కార్యాలయంలో మాత్రమే సింగరేణి సంస్థ అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని సూచించడం సరైనది కాదన్నారు. అయితే కొంతమంది అధికారులు కావాలని తక్కువ బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొంతమంది అధికారులు కావాలని కార్మికులలో రెచ్చగొట్టే పద్ధతి చేస్తున్నారు పేర్కొన్నారు. సంస్థ యొక్క భవిష్యత్తు నిర్వీర్యం చేయడానికి పూనుకున్నారని భవిష్యత్తులో అధికారులు తగిన మూల్యం చెల్లించుక తప్పదని ఆయన హెచ్చరించారు. దీనిని మేము ఏఐటీయూసీగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తన ప్రకటనలో తెలిపారు.

# జాతీయ స్థాయి బాక్సింగ్‌కు ఎంపికైన త్రివేణి విద్యార్థి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆర్. గణేష్ బాక్సింగ్ జూనియర్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. హన్మకొండ జె.ఎన్.ఎస్. బాక్సింగ్ హాల్ వేదికగా "స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్"వారి ఆధ్వర్యంలో నిర్వహించగా ఆర్.గణేష్ మధ్యప్రదేశ్లోని నోయిడా వేధికగా ఈ నెల 24న నిర్వహించబోవు జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడా స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

# బాధ్యతాయుత పాలనే ప్రభుత్వ లక్ష్యం

### ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగొద్దు

### నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే పాయం



**మణుగూరు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న మౌలిక వసతులు,పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, వీధిదీపాల నిర్వహణ తదితర అంశాలపై మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను తక్షణమే గుర్తించి వేగంగా పరిష్కరించాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన, బాధ్యతాయుత పాలన అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.అదేవిధంగా సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ కాలువల పనులను అడిగి తెలుసుకుని అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై ప్రత్యేకంగా చర్చించి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు వేగంగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కంది సుబ్బారెడ్డి ఆర్థిక సహాయం



**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన కొమరం చిన్న నర్సయ్య అనారోగ్య కారణంతో ఇటీవలే మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొమరం వెంకటేశ్వర్లు, చందా వరప్రసాద్,పడిగ సాయి,కొమరం నారాయణ కొమరం రామారావు వార్డు మెంబర్ జీమిడీ సుమన్, రాంబాబు, దబ్బకట్ల కృష్ణ, కొమరం నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడితో శబరిమలకు పయనం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపారిధిలో 41 రోజులపాటు కఠిన దీక్ష చేపట్టన అయ్యప్ప దీక్షా పరులు శనివారం ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరారు. స్థానిక రామాలయంలో నటరాజ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో హోమం, అయ్యప్పకు అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వాములకు ఇరుముడి కట్టారు. మండల కేంద్రంలో నగర సంకీర్తన చేశారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు యాసారపు రవి, సురేష్, లక్ష్మీనారాయణ,ఉపెందర్,యాకరాజు, యాకయ్య, కలాం, పిల్లి క్రిష్ణ, నూకరాజు, రమేష్, శ్రీను, గోపాల్, సుధాకర్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# సానుభూతి వెనుక రాజకీయ సంకేతాలా..?

### అశ్వారావుపేటలో కవిత విస్తృత పర్యటన

### రవికిరణ్ కుటుంబాన్ని పరామర్శ



**అశ్వారావుపేట, ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు హోదాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించిన కవిత, గుమ్మడివల్లి గ్రామంలోని పెద్దవాగు ప్రాజెక్టు శిథిలావస్థను పరిశీలించిన అనంతరం రవికిరణ్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులతో కొంతసేపు మాట్లాడారు. ఈక్రమంలో అశ్వారావుపేట కొల్లి రవికిరణ్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని మాజీ ఎంపీ, కల్వకుంట్ల కవిత పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.సానుభూతి పరామర్శగా మొదలైన ఈ పర్యటన, ఆ తర్వాత అశ్వారావుపేట రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా కవిత రాక సందర్భంగా రవికిరణ్ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో చేరుకుని నినాదాలు చేయడం స్థానిక రాజకీయాల్లో కొత్త సందేహాలకు దారితీసింది.కొల్లి రవికిరణ్ కేవలం మీడియా ప్రతినిధి మాత్రమే కాకుండా, గతంలో 'ఫ్రెండ్స్ యూత్' పేరుతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందారు. అశ్వారావుపేట సర్పంచ్‌గా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలైన ఆయన, అనంతరం జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో పేరాయిగూడెం నుంచి గెలుపొందారు. ప్రస్తుతం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, ఆయనకు ఉన్న వ్యక్తిగత నెట్‌వర్క్, యువతలో పట్టున్న ప్రాభవం ఇప్పటికీ చెరిగిపోలేదన్నది ఈ సంఘటనతో మరోసారి స్పష్టమైంది.

### కవిత పర్యటనకు ప్రాధాన్యం ఎందుకు?

బీఆర్ఎస్ పార్టీతో కుటుంబపరమైన విభేదాల నేపథ్యంలో కల్వకుంట్ల కవిత ప్రస్తుతం తెలంగాణ జాగృతి వేదికగా జిల్లాల పర్యటన కొనసాగిస్తున్నారు. ఈ తరుణంలో అశ్వారావుపేట వంటి రాజకీయంగా సున్నితమైన ప్రాంతంలో రవికిరణ్ ఇంటికి వెళ్లడం కేవలం వ్యక్తిగత పరామర్శకే పరిమితమా? లేక రానున్న రాజకీయ సమీకరణాలకు సంకేతమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కవిత పర్యటనకు స్వచ్ఛందంగా తరలివచ్చిన మద్దతుదారుల నినాదాలు, ఆమెకు అనుకూలంగా కనిపించిన స్పందను ఇవన్నీ పేట రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా ప్రస్తుతం రాజకీయంగా నిశ్శబ్దంగా ఉన్న రవికిరణ్ ఇంటి వద్ద ఇంత స్పందన కనిపించడం అనూహ్యంగా మారింది.

### రాజకీయ సందేశమా? మానవీయ కోణమా?

ఒకవైపు ఇది పూర్తిగా మానవీయ కోణంలో జరిగిన సానుభూతి పరామర్శగా కవిత వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, స్థానిక రాజకీయ నాయకులు మాత్రం దీన్ని రాబోయే కాలానికి సంబంధించిన రాజకీయ సందేశంగా విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా యువత, మీడియా, సామాజిక కార్యకర్తలతో సంబంధాలను బలోపేతం చేసుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ పర్యటనను చూడాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### అశ్వారావుపేట రాజకీయాల్లో కొత్త మలుపు తిరగనుందా ?

రవికిరణ్ ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నా, ఆయన ఇంటి వద్ద చోటుచేసుకున్న పరిణామాలు మాత్రం అశ్వారావుపేట రాజకీయాల్లో కొత్త మలుపు మొదలైందా అనే అనుమానాలకు బలం చేకూర్చుతున్నాయి. ఇది కేవలం ఒకరోజు ఘటనగా ముగుస్తుందా? లేక భవిష్యత్‌లో కొత్త రాజకీయ కదలికలకు పునాది అవుతుందా? అన్నది రానున్న రోజుల్లో తేలనుంది.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం బిజెపి ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం

### కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు తోటదేవి ప్రసన్న



**ఇల్లందు ఆర్‌సి సూర్య (మేజర్ న్యూస్) –** ఏఐసీసీ, పీసీసీల పిలుపుమేరకు నేడు ప్రతి మండల కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనను నిరసిస్తూ ధర్నాలు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షురాలు అయిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆమె ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయానికి రావడంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వంలో ఇల్లందు నియోజకవర్గంలో 138 గ్రామ పంచాయతీలకు గాను 101 గ్రామపంచాయతీలు గెలుపొందడం సంతోషించ దగ్గ విషయమని అన్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు లక్షల కోట్ల రూపాయలు పథకాల రూపంలో అందిస్తున్నామని,కార్యకర్తలు అందరూ ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని కోరారు.

### దేవి ప్రసన్నకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన తోట దేవిప్రసన్నకు ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్ ఘనంగా స్వాగతం పలికారు.వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్, టిపిసిసి సభ్యులు చీమల వెంకటేశ్వర్లు,ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, టేకులపల్లి అధ్యక్షులు భుక్యా దేవా నాయక్,మాజీ మున్సిపల్ చైర్మెన్లు దమ్మాలపాటి వెంకటేశ్వరావు,యదలపల్లి అనసూర్య,టౌన్ మహిళ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప నాయకులు మడుగు సాంబ మూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాస్, తాటి భిక్షం,ముక్తి క్రిష్ణ,కిన్నెర నర్సయ్య,చెన్నూరి శ్రీను,క్రిష్ణ, ధారవత్ సతీష్, జనగం కోటయ్య,సర్పంచులు ధనసరి స్రవంతి,పాయం లలిత, బానోత్ శారద, పాయం స్వాతి, పూనెం స్వర్ణలత నాయకులు కాకటి భార్గవ్, పూనెం సురేందర్, జాఫర్, సుదర్మన్ కోరి,ఈసం లక్ష్మణ్,బండి ఆనంద్,మేకల శ్యామ్,అనుబంధ సంఘాల నాయకులు పాల్గోన్నారు.

# ఉచిత హోమియో వైద్య శిబిరం





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో శనివారం మాస్టర్ ఈకే ఆధ్యాత్మిక సేవా సంస్థ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వారు తొలుత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు– వెంకట రామకృష్ణ ఎరువుల షాప్ యజమాని వనమా గాంధీ భారతి దంపతులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హోమ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని భక్తులు, రోగులకు వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని, ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించి ఔషధాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వనమా గాంధీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇలాంటి వైద్య శిబిరాలు, సమాజ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని, ఔషధాలు తీసుకున్న ప్రతి ఒక్కరు వైద్యులు సూచించిన విధంగా క్రమశిక్షణతో వాడాలని, హోమియో ఔషధాలు సకల రోగాలకు పరిరక్షణగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హోమియోపతి వైద్యులు గండికోట రవిచంద్ర, శ్రీ కోదండ రామాలయ సేవా బృందం, మాస్టర్ ఈకే ఆధ్యాత్మిక సేవా సంఘం బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐలో చేరిన కోడిపుంజుల వాగు సర్పంచ్ మహేశ్వరి



### కండువా కప్పి ఆహ్వానించిన కూనంనేని

**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) –** మండలపరిధిలోని కోడిపుంజుల వాగు నూతన సర్పంచ్ అజ్మీర మహేశ్వరి శ్రీనివాస్ శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివ రావు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సిపిఐ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాజాగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కోడిపుంజుల వాగు సర్పంచ్ మహేశ్వరి సిపిఐ లో చేరారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామపంచాయతీ పాలన ముందుకు సాగాలని, రాగద్వేషాలకు తావు లేకుండా పారదర్శకతతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పేదల పక్షాన అనునిత్యం పోరాడే సిపిఐ



కుటుంబంలోకి రావడం అభినందనీయం అనీ, ప్రజల పక్షాన చేపట్టే ప్రతి మంచి కార్యక్రమం వెనుక సిపిఐ అండదండలు ఉంటాయని అన్నారు. మహేశ్వరి చేరికతో స్థానిక సంస్థల్లో మరింత బలం పెరిగిందని చెప్పారు. ఈ చేరికలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీశం శెట్టి పూర్ణచంద్రరావు, అజ్మీర రాములు నాయక్, బాదావత్ వెంకటరామ్, బాదా వత్ రాములు బాదా వత్ రాంజీ, గూగులోత్ రాములు, బాదావత్ లక్పతి, బానోత్ చందు అజ్మీరా బాలు, అజ్మీర కృష్ణ, తేజవత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకట గౌడ్ జన్మదిన వేడుకలు

### 60 కేజీల భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు





**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిసి సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ జన్మదిన వేడుకలను శనివారం స్థానిక అయితా ఫంక్షన్ హాల్ లో అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 60 కేజీల భారీ కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గజమాలతో వెంకట గౌడ్ దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ తన జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా జరిపిన ఏక్తా హౌస్ సభ్యులకు, అభిమానులకు, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు పట్టణాభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని గౌడ్ అన్నారు. భగవంతుని ఆశీస్సులతో, పట్టణ ప్రజల అభిమానాన్ని ఆసరా చేసుకుని ముందుకు సాగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్ సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ, బీసీ సంఘాల రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, ఏక్తా హౌస్ సభ్యులు దండు సారయ్య, రామచందర్ యాదవ్, రమేష్ గౌడ్, మునాఫ్, రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి జిల్లా బాక్సింగ్ క్రీడాకారులు






### అభినందించిన జిల్లా కలెక్టర్.. జితేష్ పాటిల్

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఈ నెల 18, 20 తేదీలలో హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన 69వ ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ప్రతిభ చూపి రెండు గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బాక్సింగ్ క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. అదేవిధంగా ఈ నెల 25 నుంచి జనవరి 1 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన ఆర్. గణేష్, మణికంఠ, వి. సాయికిరణ్‌లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన కనబర్చాలని ఆకాంక్షించారు. అలాగే జాతీయ పోటీలకు సిద్ధం కావడానికి అవసరమైన ప్రాక్టీస్ మెటీరియల్‌ను కూడా అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పందమరెడ్డి, జిల్లా ఎస్‌జీఎఫ్ అసోసియేషన్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ , తిరుమల రావు, బాక్సింగ్ కోచ్ శ్రీనివాస్, మాటపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలో పతకాలు సాధించాలి : కలెక్టర్ జితేశ్ వి పాటిల్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల ఉత్తర ప్రదేశ్ లో జరిగిన ఎస్.జి.ఎఫ్ జాతీయస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని అండర్ 17 బాలిక విభాగంలో సత్తా చాటి ప్రశంసా పత్రం అందుకున్న జి.హారిక ,ఇటీవల గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో జరిగిన జాతీయస్థాయి సీనియర్స్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో 92 కేజీల కేటగిరీలో పాల్గొని పలువురు అంతర్జాతీయ క్రీడాకారులతో తలబడి తనసత్తా చాటి ప్రశంస పత్రం అందుకుని జిల్లా ఖ్యాతిని చాటిన వెంకట ప్రసాద్ ను జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి ,జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి వి.నరేష్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్, ఆధ్వర్యంలో శనివారం జిల్లాకలెక్టర్ జితేష్ వి పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయస్థాయి పోటీలలో సత్తా చాటి ప్రశంస పత్రాలు అందుకున్న జి.హారిక ను, ఏ .వెంకటప్రసాద్ ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతీ ,యువకులు బాల,బాలికలు ప్రతి ఒక్కరు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరిచి ప్రతిభవంతులైన క్రీడాకారులుగా ఎదిగి అంతర్జాతీయ స్థాయిలో పథకాలు గెలుపొందాలని ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ద్వారాఉన్నత చదువులు, ఉద్యోగాలకు పొందేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లాలో క్రీడాకారులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతున్నదని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మంచి క్రీడాకారులుగా రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి ఎం పరంధామ రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వి.నరేష్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ ఉపాధ్యక్షులు ఐ.ఆదినారాయణ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి గేమ్స్‌లో సత్తా చాటిన గురుకుల పాఠశాల విద్యార్థులు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** పీఎం శ్రీ పాఠశాలల జోనల్ స్థాయి గేమ్స్‌లో గుండాల గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. శనివారం గుండాల గురుకుల పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి ఆటల పోటీలలో గుండాల పీఎం శ్రీ గిరిజన గురుకుల పాఠశాల, పీఎం శ్రీ ఆశ్రమ పాఠశాల కోయగూడెం మధ్య అట్టహాసంగా ప్రారంభం అయినవి. ఈ ఆటలపోటీలలో గుండాల గురుకుల పాఠశాల విద్యార్థులు వాలీ బాల్, కబడ్డీ, ఖో– ఖో, అథ్లెటిక్స్‌లలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ సురేష్ హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా గుండాల గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు చదువులోనే కాకుండా గేమ్స్‌లో కూడా రాణిస్తున్న విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ కె.జ్యోష్న దేవి, పి.ఈ.టి జి.రవీందర్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు మంత్రి తుమ్మలకు ఆహ్వానం



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి దామోదర్ శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని మర్యాదపూర్వకంగా కలిసి, ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు అధికారికంగా ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి వంటి మహత్తర ఆధ్యాత్మిక పర్వదినాలు ప్రజలలో భక్తి, శ్రద్ధ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఘనంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా ఆలయ ఆచారాలు, పూజా విధానాలు, ఉత్సవ కార్యక్రమాలు పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా, ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, దర్శన సౌకర్యాలు, శాంతి భద్రతలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించబడేలా అందరూ కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచ్‌లకు అభినందనలు తెలిపిన వనమా



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఈ నెల 17న జరిగిన స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచ్ లకు కొత్తగూడెం నియోజకవర్గం మాజీ మంత్రి, కొత్తగూడెం బి.ఆర్.ఎస్.పార్టీ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఎన్నికల్లో గెలిచిన బి.ఆర్.ఎస్.పార్టీ సర్పంచ్ అభ్యర్థి గట్టుమల్ల గ్రామపంచాయతీ నుండి గెలుపొందిన బట్టు కనకరాజు, ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ నుండి ఉప సర్పంచ్ గా ఎన్నుకోబడిన ఎర్రబడి శ్రీను, గడ్డిగుట్ట గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా ఎన్నుకోబడిన బట్టు స్వరూపని బి.ఆర్.ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ వార్డు మెంబర్ శ్రీకాంత్ నాయక్, మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, మాజీ సర్పంచులు కోరెం చంద్రశేఖర్, తాడూరి రజాక్, బి.ఆర్.ఎస్ నాయకులు పొదిలి వెంకటాచలం, గోనె సురేష్, భానోత్ రవి, లావుడియా ప్రసాద్, లావుడియా వెంకటేష్, బట్టు రవి, లావుడియా ప్రసాద్, గట్టు మల్ల వార్డ్ నెంబర్లు పడిగా నాగరాజు, చీమల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో పర్యటించిన సింగరేణి చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ చిఫే సెక్యూరిటి ఆఫీసర్ బాలరాజు శనివారం ఇల్లందు ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది విధులు ఎంతో బాధ్యతాయుతమైనవని, ఎల్లప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ నిబద్ధతతో పనిచేయాలని, భద్రతపరంగా సంస్థ యొక్క ఆస్తులను కాపాడాలని, అన్యాక్రాంతం కాకుండా అనునిత్యం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకొని విధులు నిర్వహించాలని, సెక్యూరిటీ సిబ్బంది డ్యూటీ సమయంలో తమకు కేటాయించిన సెక్యూరిటీ పోస్టులను వదిలి బయటకు వెళ్ళరాదని, విధులలో కఠినంగా వ్యవహరించి సంస్థ ఆస్తులను కాపాడాలని తెలిపారు. తదుపరి చిఫే సెక్యూరిటీ ఆఫీసర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించి ఇల్లందు ఏరియాకు మొదటి సారిగా విచ్చేసిన బాలరాజుని ఏరియా జీఎం వి.కృష్ణయ్య శాలువాతో సత్కరించారు. అదేవిధంగా సెక్యూరిటీ డిపార్ట్మెంట్ లో ఏరియా సెక్యూరిటీ అధికారి సెక్యూరిటీ సిబ్బంది కూడా వారికి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. తదుపరి ఏరియాలో నిర్వహిస్తున్న సెక్యూరిటీ పరమైన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి.యం. రామస్వామి, సేఫ్టీ అధికారి సి.ఆర్. భాను ప్రసాద్ డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డిజియం ఐ ఈ డి ప్రభాకర్, డీజీఎం (సివిల్) రవి కుమార్, డి.వై.సి.యం.ఓ జి.వి.నరసింహ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో క్రిస్మస్ క్యారెల్స్ సందడి

**ఇంటింటా తిరుగుతూ వేడుకలు..**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - శాంతికి.. కరుణకు ప్రతీకగా నిలిచే క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ముందస్తుగా నిర్వహించే క్రిస్మస్ క్యారెల్స్ తో కొత్తగూడెంలో శనివారం సందడి నెలకొంది. క్రైస్తవుల నివాసాలకు ఇంటింటా కలియతిరుగుతూ శాంతన్ క్లాక్ వేషధారణలో క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలుపుతూ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ అందజేస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. డ్రమ్స్ వాయిస్తూ.. పాటలు పాడుతూ.. నృత్యాలు చేస్తూ ఏసుప్రభు జన్మదిన సందర్భంగా ముందస్తు వేడుకలను స్థానిక చర్చ్ పాస్టర్లు, సభ్యులు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ కుటుంబాలకు పాస్టర్లు దీవెన ఆశీర్వాదాలు అందజేసి ఏసుప్రభు చూపిన శాంతి మార్గంలోనే ప్రతి ఒక్కరు జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సి.ఎస్.ఐ సెయింట్ ఆండ్రూస్ చర్చ్ పాస్టేట్ చైర్మన్ భీమాల అబిజీత్,పాస్టర్లు సుందర్ రాజు, ఏసేపు, కమిటీ సభ్యులు జాన్ రత్నం,సన్నీ సంతోష్,సుజయ్, సభ్యులు బన్నీ విజయ్,గుణ సురేష్, సుధీర్, ప్రశాంత్, మనోజ్,శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

# అండర్-19 తెలంగాణ జట్టుకు వైష్ణవి రత్న ఎంపిక




మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్) - స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-19 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు తరపున అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వైష్ణవి రత్న తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు సంగారెడ్డి ఎస్జీఎఫ్ సెక్రటరీ గణపతి ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల జనవరి 1 నుంచి 5వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని శివపురిలో జరగనున్న ఎస్జీఎఫ్ అండర్%-%19 జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో వైష్ణవి తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. పినపాక జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న వైష్ణవిరత్న ఎంపికపై శిక్షకులు, కళాశాల అధ్యాపకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

**మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**

**నీలం రాజశేఖర్, ఖమ్మం పార్టీ రేణుక నరసింహారావు లను పరామర్శ**





ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) - ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల గొడవల్లో గాయపడ్డ బిఆర్ఎస్ ఇల్లందు మండల యువజన నాయకులు నీలం రాజశేఖర్, ఖమ్మం పార్టీ రేణుక నరసింహారావు, ఈర్ల శీను లను ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ హరి సింగ్ వారి ఇండ్లకు వెళ్లి పరామర్శించారు. సంఘటనకు గల కారణాలను తెలుసుకొని, ఏమాత్రం అధైర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని ప్రజాక్షేత్రంలో ఇటువంటి భౌతిక దాడులకు స్థానం లేదని ప్రజాస్వామ్యానికి ఇటువంటి దాడులు గొడ్డలి పెట్టు లాంటివి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.పరామర్శించిన వారిలో ఇల్లందు మండల అధ్యక్షులు శీలం.రమేష్, జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి. సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి. వెంకటేశ్వర్లు ఇల్లందు పట్టణ సీనియర్ నాయకులు, 11వ వార్డు మాజీ కౌన్సిలర్ జె.కె.శ్రీను, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ లాల్ సింగ్, రెండో వార్డ్ మాజీ కౌన్సిలర్ కటకం, పద్మావతి,8 వ వార్డు మెంబర్ జర్పుల సుజాత,వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోదుమండల కో ఆప్షన్ సభ్యులు ఘాజీ, మండల ఉపాధ్యక్షులు దేరంగుల పోషం, మండల సీనియర్ నాయకులు పూదూరి లక్ష్మీనారాయణ, మండల మహిళా నాయకురాలు ఈసం రాజేశ్వరి, మండల యువజన విభాగం దేరంగుల బబ్లు, గుదిబండ్ల శ్యామ్, భారత రాష్ట్ర సమితి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్

**రెండు కాలనీలలో 300 ఇళ్లను తనిఖీ**

**అనుమతి పత్రాలు లేని మోటర్ బైకులు 66...ఆటోలు.. 6**

**86 బెల్ట్ షాపులలో మద్యం సీజ్..**





భద్రాచలం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) - భద్రాచలం పట్టణంలో కొత్త ముఖాలు ఎవరైనా కనిపిస్తే ప్రజలు పోలీస్ లకు సమాచారం అందించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం విక్రాంత్ కుమార్ సింగ్ ఏ ఎస్పి పేర్కొన్నారు.భద్రాచలం పట్టణంలో శాంతిభద్రతలను పరిరక్షించే లక్ష్యంతో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో రాజుపేట కాలనీ, జగదీష్ కాలనీ సరిహద్దు ప్రాంతాలలో సైతం కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు చేపట్టారు.శనివారం తెల్లవారుజామున వందమంది పోలీస్ సిబ్బందితో చేపట్టిన తనిఖీల నేపథ్యంలో 300 ఇండ్లలో క్షుణ్ణంగా సోదాలు చేయగా సరైన పత్రాలు లేని మోటార్ సైకిళ్ళు 66,ఆటోలు 6, బెల్ట్ షాపుల్ 86 సీజ్ చేశారు. వివరాల సేకరించడంతో పాటు స్థానిక నివాసితులకు భద్రతపై అవగాహన కల్పించారు. నేరాలు నియంత్రించడానికి సంఘ విద్రోహుల శక్తుల కదలికపై తనిఖీ లు చేపట్టి నట్లు ఆయన తెలిపారు. కార్డెన్ సెర్చ్ లో భాగంగా ఎటువంటి అనుమతి పత్రాలు లేని వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమ వాహనాలను తిరిగి పొందటానికి యజమానులు సరైన అనుమతి పొందిన పత్రాలు చూపించాలని కోరారు. ఈ తనిఖీలలో నాగరాజు పట్టణ సీఐ, ఎస్ఐలు ఏఎస్ఐలు సిఆర్పిఎఫ్ ప్రత్యేక బృందం,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును ఉపసంహరించుకోవాలి





**జి రామ్ జి ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలి....**

**బిల్లు ప్రతులు దగ్ధం చేసి నిరసన తెలియజేసిన సిపిఎం...**

భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) - కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్లో జి రామ్ జి ఉపాధి బిల్లును ప్రవేశపెట్టింది. వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. పాత బిల్లుకు సంబంధించి మహాత్మా గాంధీ పేరు మాత్రమే మారుస్తున్నామని ఇది మెరుగైనటువంటి బిల్లు అని 100 రోజుల పని 125 రోజులు పెంచుతున్నామని ఎన్డిఏ పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు ద్వారా ఈరోజు ఇచ్చిందని అన్నారు. జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్త పథకం రూపంలోకి మార్చు చేశారని వారు విమర్శించారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రాంజీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చటమే అన్నారు. దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు. పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేశారని, ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయం అని అన్నారు. 2004 లో సిపిఎం వామపక్ష పార్టీల సపోర్టుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై వత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం వామపక్ష పార్టీలు తీసుకువచ్చాయని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చి చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని వారు అన్నారు. తక్షణమే జీ రామ్ జీ ఉపాధి బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు,యు జ్యోతి,అజయ్ కుమార్, కుంజ శ్రీనివాస్, ఎస్ ఉపేంద్ర,కోరాడ శ్రీనివాస్,వి. రత్నం, చుక్కా మాధవరావు కొలగాని రమేష్, రాఘవయ్య, సీనియర్ నాయకులు ఎంవిఎస్ నారాయణ శాఖ కార్యదర్శి దుర్గారావు, సీత, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్‌తో ప్రమాదాలు నివారించండి



హెచ్.పీ గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ



## గిరిజన బాలికల సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల లో వంట గ్యాస్ పై అవగాహన

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – ప్రభుత్వ గిరిజన బాలికల సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల బొల్లోరిగూడెంలో వంట గ్యాస్ వాడకం పై, ప్రమాదాల నివారణ కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ పి సి ఎల్, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల అధికారుల ఆదేశాల మేరకు ప్రతి హెచ్ పి గ్యాస్ వినియోగదారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలు పొందుటకు తప్పనిసరిగా ఈ– కేవైసీ ఈ చేయించుకోవాలని, మండల పరిధిలోని గ్యాస్ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.పి గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ పి సి ఎల్, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల అధికారుల ఆదేశాల మేరకు హెచ్.పి గ్యాస్ వినియోగదారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ పొందటానికి తప్పనిసరిగా ఈ– కేవైసీ చేయించుకోవాలని ఆయన తెలిపారు. హెచ్ పి గ్యాస్ కార్యాలయం నుండి వచ్చు డెలివరీ బాయ్ మీ ఇంటి వద్దనే ఈ– కేవైసీ చేసి గ్యాస్ పైప్ తీసుకుని 2021 సంవత్సరానికి ముందు గ్యాస్ కలెక్షన్ తీసుకున్నవారికి 5 సంవత్సరాలు దాటిన వారికి అందరికీ రూ 190 లు తీసుకొని పైపు బదలాయించి మీ గ్యాస్ నెంబర్ కు హెచ్ పి గ్యాస్ ప్యాకేజీ లో పైపు తేదీని అప్డేట్ చేపడుతుందన్నారు. వెలుతురు సరిగ్గా ఉందో లేదో వినియోగదారుడు వాడుతున్న రెగ్యులేటర్, సురక్ష పైప్, గ్యాస్ పొయ్యి ( స్టవ్ బాగుందాలేదా) మీరు వంట చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఒకవేళ పైపు వినియోగానికి పనికిరాకుండా ఉన్న దానిని వినియోగ కాల పరిమితి అయిపోయిన దానిని బదిలాయించి కొత్త సురక్ష పైప్ బిగించుకోవాలన్నారు. ఈ విధంగా తనిఖీ చేసినందుకు రూ 236లు, సురక్ష పైప్ కొత్తది బిగించినటానికి రూ 190 లు చెల్లించాలని హెచ్.పి గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ తెలిపారు ఇంటిలో అనుకోకుండా గ్యాస్ లీకేజీ వలన ఏమైనా ప్రమాదాలు జరిగిన యడల కేంద్ర ప్రభుత్వ చమురు సంస్థ హెచ్ పి సి ఎల్ నిబంధనల ప్రకారం వినియోగదారుడుకు జరిగిన నష్టాన్ని ఇన్సూరెన్స్ ద్వారా లబ్ది చేకుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా రూ 500 లకు గ్యాస్ సిలిండర్ పొందాలన్నారు. మెకానిక్ ఇచ్చే సూచనలు పాటించి గ్యాస్ వల్ల జరిగే ప్రమాదాలు నివారించ గలరు. ఈ– కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ పి ఎల్ అధికారులు సూచించారు.లేనిచో మీకు గ్యాస్ సరఫరాకు ఆటంకం, అనుకోలేని ప్రమాదం ఏదైనా జరిగిన హెచ్.పీ గ్యాస్, పౌర సరఫరాల సంస్థ ఇటువంటి బాధ్యత వహించదన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ, మెకానిక్ ప్రకాశ్, డెలివరీ బాయ్ సత్యనారాయణ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మీ, పీ. డి. శ్రీనరేష్, ఉపాధ్యాయులు చెన్నారావు, కిషన్, సురేశ్ అనూషా, గంగ, ఉష, లలిత, కళావతి, ఆదిలక్ష్మి, జ్యోతి అర్జున్ రావు లు పాల్గొన్నారు. వినియోగదారుడు కారణం చేతైనా ఇంటికి మా కార్యాలయం నుండి మెకానిక్ మాండేటరీ తనిఖీ చేయడానికి వచ్చి మీ వంట గదిలో ఏమి ఉండాలని, ఏమి ఉండకూడదని, గాలి

# తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

## మండల స్థాయి టెస్ట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన పూజిత,బన్నీ



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నర్సయ్య ప్రశ్నాపత్రం ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో పాపకొల్లు విద్యార్థిని పూజిత ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ స్థానం,తెలుగు మాధ్యమంలో జూలూరుపాడు ఎం బన్నీ ప్రథమ స్థానంలో నిలిచారు.ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభ ద్వారా జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని, తద్వారా పాఠశాలలకు,మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ రావు,గణిత ఫోరం మండల అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, గణిత ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, పురుషోత్తం, మంగీలాల్, కేజీబీవీ ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

## పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి

### ప్రధానోపాధ్యాయులు నాగయ్య



మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్) – బడి ఈడు విద్యార్థులందరికీ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఏడూళ్ల బయ్యారం జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరం నాగయ్య అన్నారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశం మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని పాఠశాలలో నిర్వహించారు. పోషణ ఆహారోత్సవం ప్రధాన ఎజెండాగా నిర్వహించిన ఈ సమావేశంలో నాగయ్య మాట్లాడుతూ ప్రభుత్వపరంగా తమ పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ వారానికి మూడు గుడ్లు, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామన్నారు. తమ పిల్లలను జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపంలో ఉన్నందున తమ పిల్లల ఆరోగ్యం, చదువుపై తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిసి ఉద్యమానికి వెంకట్ గౌడ్ గౌడ్ సమర్థుడు

## తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్





ఇల్లందు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) – రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడానికి మడత వెంకట్ గౌడ్ సమర్థుడని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాసరెడ్డి అన్నారు.బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక ఏక్తా హౌస్ సభ్యులు నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఇల్లందు పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందిన నాయకుడు మడత వెంకట్ గౌడ్ అని ఆయన కితాబు ఇచ్చారు. ఇలాంటి వ్యక్తిని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్‌గా నియమించడం ఎంతో హర్షించదగ్గ విషయమని వారు వెంకట్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బీసీలు అందరూ ఏకమై ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపించాలని, సబ్బండ వర్గాలు ఒకతాటిపై నడుస్తూ బీసీల హక్కులను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీల ఐక్యవేదిక నాయకులు దండ రామచందర్ యాదవ్,మునుగునూరి రమేష్ గౌడ్, దండు సారయ్య ముదిరాజ్, కొత్తగూడెం బిసి ఐక్యవేదిక నాయకులు మాదాల శ్రీరాములు గౌడ్ తోపాటు ఏక్తా హౌస్ టీం సభ్యులు, అన్ని పార్టీల, అన్ని కుల సంఘాల ముఖ్య నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీసీల సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకట్ గౌడ్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నేతలు



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ గా ఎన్నికైన ఇల్లందు పట్టణ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ను బి ఆర్ ఎస్ నాయకులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం వెంకట్ గౌడ్ చేస్తున్న కృషిని వారు అభినందించారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలకు సరైన అవకాశాలు కల్పించడం ఉండడం లేదని, రాష్ట్రంలో అన్ని కులాల కన్నా అత్యధిక శాతం ఉన్న బీసీలను అగ్రవర్ణాలు అ న గ ా తొక్కుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గౌడ్ కు సన్మానం చేసిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ రంగనాథ్, మాజీ కౌన్సిలర్ జే కే శ్రీను, టీఆర్ఎస్ పట్టణ నాయకులు ఎస్కే నబీ, బజార్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# రాబోయే ది బిఆర్ఎస్ ప్రభుత్వమే

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

### నూతన సర్పంచ్ ల అభినందనసభ





కారకగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య అధ్యక్షతన నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు అభినందన సభ శనివారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అభినందన సభ కి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కరకగూడెం మండల పరిధిలో గెలిచిన ప్రతి బిఆర్ఎస్ సర్పంచ్ లకు శాలువాలు తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్, ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా ఎగర వేద్దాం. గెలిచిన సర్పంచ్ విజయగర్వంతో కాకుండా నిరంతరం ప్రజా సేవలో ప్రజల మధ్య ఉండాలని సూచించారు. ఓడిపోయిన వారు ఆదేర్య పడొద్దని రాబోయే కాలంలో వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మనవాళ్ల ను ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఆ ధైర్యం పడకుండా ధైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ఇప్పటికైనా బెదిరింపు రాజకీయాలతో ఏమి సాధించలేరని సూచించారు.కక్షపూరిత రాజకీయాలు చేస్తే ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు,.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేగా కాళికా, నూతన సర్పంచ్, బీ ఆర్ యస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 21 డిసెంబర్ 2025

## అన్‌క్లెయిమ్డ్ ఆర్థిక ఆస్తుల పరిష్కారం కోసం

# 3 నెలల ప్రత్యేక ప్రచారం "మీ సొమ్ము - మీ హక్కు"...

### -ఎల్డిఎం రవి ప్రసాద్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాల ప్రకారం, ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తుల (Unclaimed Assets) పరిష్కారం కోసం అక్టోబర్ డిసెంబర్ వరకు జాతీయ స్థాయిలో "మీ సొమ్ము – మీ హక్కు" అనే నినాదంతో ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు ఎల్డిఎం ఏ. రవి ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక అవగాహనా శిబిరాన్ని నిర్వహించినట్లు ఎల్డిఎం అన్నారు. పౌరులు తమ క్లెయిమ్ చేయని బ్యాంక్ డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్స్ మరియు ఇన్సూరెన్స్ సొమ్మును సులభంగా పొందేలా చేయడమే ఈ ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఎల్డిఎం తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ, క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులకు సంబంధించిన అసలైన వారసులు, అవసరమైన పత్రాలతో తమ బ్యాంకులు లేదా ఇతర సంస్థలను సంప్రదించి, ఈ ప్రచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే, ఈ కాలంలో గరిష్ట స్థాయిలో క్లెయిమ్ చేయని డిపాజిట్ల పరిష్కారం జరిగేలా బ్యాంక్ అధికారులు ప్రజలకు, ప్రభుత్వ విభాగాలకు మరియు ఇతర వాటాదారులకు పూర్తి సహకారాన్ని అందించాలని ఆయన సూచించారు.ప్రజలు తమ క్లెయిమ్ చేయని నిధులను సెటిల్ చేసుకోవడానికి ఈ ప్రచారాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. శిబిరంలో పాల్గొన్న సంస్థలు స్టాళ్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు సేవలు అందించాయి. ఈ సందర్భంగా అతిథుల చేతుల మీదుగా అర్హులైన క్లెయిమ్ దారులకు సెటిల్మెంట్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ఎస్బిఐ రీజనల్ మేనేజర్ బి. రాజశేఖర్, యుబిఐ డిప్యూటీ రీజనల్ మేనేజర్ టి. సర్వేష్, టిజిబి రీజనల్ మేనేజర్ ఎ. ప్రసన్న కుమార్, జిల్లాలోని వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాప్ ద్వారా యూరియా కొనుగోలు సులభతరం...

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**-ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడకుండా చర్యలు**
**-మొబైల్ ఫర్టిలైజర్ యాప్ పై రైతులకు, ఎరువుల డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
యాప్ ద్వారా యూరియా కొనుగోలు, విక్రయం సులభతరం అవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.కలెక్టరేట్ లో మొబైల్ ఫర్టిలైజర్ యాప్ పై రైతులకు, ఎరువుల డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో అందిస్తున్న యూరియా రైతులకు పారదర్శకంగా చేరాలని భావించిన ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు.యూరియా బుకింగ్ యాప్ నందు రైతులు పట్టాదారు పాస్ పుస్తకంతో లింక్ చేసుకున్న ఫోన్ నెంబర్ తో లాగిన్ కావాలని అన్నారు. పాస్ పుస్తకంతో ఫోన్ నెంబర్ లాగిన్ కాని పక్షంలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని, ఈ యాప్ ఉపయోగించ డం వల్ల రైతుల సమయం వృధా కాదని, లైన్లో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకొని వెళ్లవచ్చని అన్నారు.ఎకరంలోపు విస్తీర్ణం ఉన్న రైతులకు ఒక దఫాలో, ఒక ఎకరం నుంచి 5 ఎకరాల లోపు విస్తీర్ణం ఉన్న రైతులకు రెండు దఫాలలో, 5 నుంచి 20 ఎకరాల లోపు విస్తీర్ణం ఉన్న రైతులకు మూడు దఫాలలో, 20 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు నాలుగు దఫాలలో అవసరమైన యూరియా సరఫరా చేయడం జరుగు తుందని, ప్రతి దఫా సరఫరాకు మధ్య 15 రోజుల గ్యాప్ ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. యాప్ విధానం ద్వారా రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చని, చిన్న సన్న కారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా యూరియా విక్రయాలు జరుగుతాయని, ఎరువుల డీలర్ లు తమ వద్ద అందుబాటు లో ఉన్న స్టాక్ వివరాలను తమ లాగిన్ ఐడిలో నమోదు చేయాలని, ఎరువుల డీలర్లు రెగ్యులర్ గా ఎప్పటి కప్పుడు స్టాక్ వివరాలను అప్ డేట్ చేస్తూ ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన చర్యలు ఉంటాయని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ మరో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇంకా పెండింగ్ ఉంది అనడంలో అదనపు కలెక్టర్ అనుమానం వ్యక్తం చేశారు. మన రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయడంలో ఎటువంటి సమస్య లేదని, ఇతర ప్రాంతాల నుంచి ఎట్టి పరిస్థితులలో ధాన్యం అనుమతించవద్దని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు మరొక సారి క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఎక్కడ కూడా ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, డీసీఓ గంగాధర్, ఎరువుల డీలర్లు, రైతులు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ అకౌంటెంట్‌గా ఎంపికైన గడ్డమీది లెనిన్ కుమార్

### -3 ప్రభుత్వ నియామక పరీక్షల్లో ఉత్తీర్ణత



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాలలో ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామానికి చెందిన గడ్డిమీది లేనిన్ కుమార్ సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక అయ్యారు. గడ్డిమీది లెనిన్ కుమార్ ప్రస్తుతం గ్రూప్ 4 అధికారి జూనియర్ అకౌంటెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కారేపల్లిలో ఫారెస్ట్ బీట్ అధికారిగా విధులు నిర్వహించారు. ఫారెస్ట్ బీట్ అధికారిగా గ్రూప్ 4 జూనియర్ అకౌంటెంట్ గా పరీక్షల్లో ఎంపికైన లెనిన్ కుమార్ నేడు గ్రూప్ 3 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి, సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక కావడం జరిగింది.

# డిసెంబర్ 22న వరదలు, పరిశ్రమ ప్రమాదాలపై మాక్ డ్రిల్ నిర్వహణ ....

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ఖమ్మం అర్బన్ మండలంలోని బొక్కల గడ్డ గ్రామ ప్రజల తరలింపు**
**-ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను గ్రౌండ్ ఫ్లోర్ నుంచి టాప్ ఫ్లోర్ తరలింపు**
**-వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం డిసెంబర్ 22న ఉదయం 9 గంటల నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు ఖమ్మం జిల్లాలో వరదలు, పరిశ్రమ ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన కార్యాచర ణపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లాలోని 2 ప్రదేశాలలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం బొక్కలగడ్డ ప్రాంత ప్రజలను ఖమ్మం నయాబజార్ లోని జడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించడం, ఖమ్మం జనరల్ ఆసుపత్రిలో గ్రౌండ్ ఫ్లోర్ పేషెంట్ల ను టాప్ ఫ్లోర్ కు తరలించడం మాక్ డ్రిల్ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. బొక్కల గడ్డ గ్రామ ప్రజలు తరలింపుకు ఖమ్మం మున్సిపల్ కమిషనర్, ఆస్పత్రి రోగుల తరలింపుకు ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి మాక్ డ్రిల్ పర్యవేక్షణ చేస్తారని అన్నారు. ప్రతిచోట 50 మంది ఆపద మిత్ర వాలంటీర్లు, 20 మంది ఎన్.సి.సి. కేడెట్స్ పాల్గొంటారని తెలిపారు. మార్క్ డ్రిల్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కోడిపందాలు,జూదం ఆడినా కఠిన చర్యలు

**- ఊర్లకు వెళ్ళే వారు పోలీసులకు సమాచారం ఇవ్వండి**
**- సిఐ టి.శ్రీహరి**



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ డిసెంబర్ 31, సంక్రాంతి పండుగ సందర్భముగా ఎవరైనా కోళ్ళపందేలు వేయుటకు శిబిరాలు నిర్వహించినా, జూదం ఆడినా, కోళ్ళ పందేలు వేసిన, కత్తులు కట్టినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుని, కోడి పందేలు వేసిన వారిపై పోలీస్ స్టేషన్ నందు ప్రత్యేక నిఘా షీట్లు తెరచి, బైండ్ ఓవర్ కూడా చేస్తామని శనివారం విడుదల చేసిన ప్రకటనలో సిఐ టి. శ్రీహరి హెచ్చరించారు. రాబోవు రోజులలో సెలవులు ఎక్కువగా ఉన్న నేపధ్యంలో ఊర్లకు వెళ్ళే వారు ఇండ్లకు తాళాలు వేసి, ఇంట్లో ఎలాంటి విలువైన ఆభరణాలు పెట్టకుండా సరైన జాగ్రత్తలు తీసుకొని వెళ్లవలెనని,అదేవిధంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

-రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్

-జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి






ఖమ్మం (సూర్య బ్యూరో): రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని అన్నారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని మంత్రి తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెలాఖరు లోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని మంత్రి అన్నారు.



రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, హిట్ అండ్ రన్ క్రింద ప్రభుత్వ ఎక్స్గ్రేషియా కొరకు జిల్లా నుండి 25 క్లెయిమ్ లు ఆన్లైన్ ద్వారా సమర్పించినట్లు, వాటి పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి ఆక్రమణలపై చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో వాహనాల విషయమై, ఫిట్ నెస్ లేని వాహనాలు, ఎంత కాలం నుండి ఉన్నవి, 6 నెలలకు పైగా ఫిట్ నెస్ లేకుండా ఉన్న వాహనాలు, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా రవాణా శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. డి. రామారావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు..

-అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ..

-మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు..

-రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు..




ఖమ్మం (సూర్య బ్యూరో): రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా-ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో శుక్రవారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకెన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు విధించేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు. జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ %డ% డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్? పెట్టాలని అదేశించారు

# యస్.బి.ఐ.టి.లో ఘనంగా మేనేజ్మెంట్ విద్యార్థుల స్వాగత వేడుకలు






ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రతి రంగంలో, వ్యాపారంలో కీలకంగా నిలిచేది మేనేజ్మెంట్ విభాగమే నని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన మేనేజ్మెంట్ విద్యార్థుల స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆర్థిక వ్యవహారాలపై ప్రణాళిక లేకపోవటం వల్ల ఎందరో ఉద్యోగస్తులు కూడా ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటునట్లు అభిప్రాయపడ్డారు. మేనేజ్మెంట్ విద్యార్థులుగా ఆర్థిక సంబందమైన వ్యవహారాలపై నిర్దిష్ట వైఖరి కలిగి ఉండాలని సూచించారు. ఇంజనీరింగ్ వంటి టెక్నికల్ విద్యతో పాటు మేనేజ్మెంట్ కోర్సులకు కూడా డిమాండ్ ఉందని, అకౌంట్స్, హెచ్. ఆర్., మార్కెటింగ్, ఫైనాన్స్ రంగాలలో విపరీతమైన అవకాశాలు ఉన్నాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రి తెలిపారు. ఉద్యోగ అవకాశాలతో పాటు బ్యాంకింగ్, వ్యాపార రంగాలలో సైతం మేనేజ్మెంట్ విద్యార్థుల కొరత ఉందని, సరైన ప్రణాళిక కలిగి ఉంటే అవకాశాలు వాటంతట అవే దరిచేరతాయని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య సూచించారు. తమ కళాశాలలో మేనేజ్మెంట్ కోర్సులకు ప్రత్యేక కార్యచరణ రూపొందించామని, కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ పై ప్రత్యేక శిక్షణను ఇస్తూ టీమ్ లీడర్స్ గా ఎదిగేందుకు తర్ఫీదును ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే తమ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించారని ఆయన గుర్తు చేసారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యాలతో నూతన విద్యార్థులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యమ్.బి.ఏ. విభాగ అధిపతి డా. పి. రామకృష్ణ, కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# అర్బన్ పార్క్‌లో తాత్కాలికంగా గ్రీన్ ఫెన్సింగ్ ఏర్పాటు






సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ నీలాద్రి అర్బన్ పార్క్ లో ఉత్తరం , జలగం నగర్ వైపు తక్కువ ఎత్తు గల గోడకు శాశ్వత గోడ నిర్మాణ పనులు చేపట్టేవరకు తాత్కాలికంగా గ్రీన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఫారెస్ట్ డివిజనల్ అధికారి వి. మంజులల ఆదేశాల మేరకు అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారిణి సుమలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రీన్ ఫెన్సింగ్ ద్వారా వన్య ప్రాణుల సంరక్షణ,పర్యావరణ పరిరక్షణ చేపట్టడం జరుగుతుందని. శాశ్వత గోడ నిర్మాణ పనులు, యానిమల్ రెస్క్యూ సెంటర్ ఏర్పాటు సింగరేణి సంస్థ చేత చేపట్టబడటం జరుగుతుందన్నారు. అటవీ ప్రాంతంలో అక్రమంగా ప్రవేశించి వన్యప్రాణి నేరానికి పాల్పడిన వాహనాన్ని కారు నంబర్ టిఎస్ 28 బి 5559 అటవీ అధికారులు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ ఘటనపై వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# సృజనాత్మకతను ప్రతిబింబించిన స్మార్ట్ కిడ్జ్ ఇన్స్పైర్-2025

-అబ్బురపరిచిన బాల సైంటిస్టుల సైన్స్ నమూనాలు.
-అణువు నుంచి అంతరిక్షం దాకా ఎగ్జిబిట్స్ ప్రదర్శన.
-Inspire -2025 ను ప్రారంభించిన
-యువనేత తుమ్మల యుగంధర్
-భవిష్యత్తులో సైంటిస్టులుగా మారి సమాజానికి సేవలు అందించాలి... తుమ్మల యుగంధర్.







**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సైన్స్ ఇన్స్పైర్ సృజనాత్మకతను ప్రతిబింబించాయి. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ ఇన్స్పైర్లో ఎగ్జిబిట్స్ అబ్బురపరిచాయి. అణువు నుంచి అంతరిక్షం దాకా బాల సైంటిస్టుల సైన్స్ నమూనాలు వారిలో దాగివున్న సృజనకు దర్పణం పట్టాయి. విజ్ఞాన శాస్త్రంలోని భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, ఆరోగ్యం, రవాణా మార్గాలు, అంతరిక్షం, సూర్య కుటుంబం,ప్రజల జీవన విధానం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సోలార్ ఎనర్జీ, గ్లోబల్ వార్మింగ్, నదులు, అడవుల ప్రస్థానం తదితర విభాగాలలో 200 కి పైగా సైన్స్ నమునాలను విద్యార్థులు ప్రదర్శించారు. తాము ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్ వివరాలను విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా వివరించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ ఇన్స్పైర్లో హైడ్రో ఎలక్ట్రిక్ ఎనర్జీ ఎగ్జిబిట్ ను చింతనిప్పు అభయ్ కృష్ణ, కార్బన్ ప్యూరిఫికేషన్ ఎగ్జిబిట్ ను ఎం కార్తికేయ, రైన్ డిటెక్టర్ ను జి ఆద్య, వేస్ట్ మేనేజ్మెంట్ ఎగ్జిబిట్ ను పి పవిత్ర, థర్మల్ పవర్ స్టేషన్ ఎగ్జిబిట్ ను పి ప్రణీత శ్రీ, సాటిలైట్ కమ్యూనికేషన్ ఎగ్జిబిట్ ను హెచ్ .యశస్విని విశేషంగా ఆకట్టుకున్నాయి. న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఎగ్జిబిట్ ను టీ మనీష్, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ ఎగ్జిబిట్ ను బీ.రుత్విక్, హైడ్రోపోనిక్స్ ఎగ్జిబిట్ ను కే క్రాంతి సుదీక్ష, స్మార్ట్ అగ్రికల్చర్ ఎగ్జిబిట్ ను బి పునర్వి, గ్లోబల్ వార్మింగ్ ఎగ్జిబిట్ ను బి విశ్వకార్తిక్, వాటర్ కన్జర్వేషన్ ఎగ్జిబిట్ ను ఆర్ మోక్షిత్ కృష్ణ, గ్రీన్ ఎనర్జీ ప్యూషన్ టి. అభిరామ్ రెడ్డి, సోలార్ సిస్టం ఎగ్జిబిట్ ను ఎం దియ, డ్రిప్ ఇరిగేషన్ ఎగ్జిబిట్ ను వీ నిహిత కుమార్, ఆర్గాన్ సిస్టం ఎగ్జిబిట్ ను బి యక్షిత్, ఎస్.కె జునైద్, నాచురల్ క్లమిటీస్ ఎగ్జిబిట్ ను ఎన్ జస్విన్ ప్రసాద్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ డి వేదాంశ, సోలార్ పవర్ ఇరిగేషన్ ఎగ్జిబిట్ ను  కె సత్య వర్ధన్, ట్రాన్స్పోర్టేషన్ ఎగ్జిబిట్ ను డీకే . మూబిన్ అలీ, టైప్స్ ఆఫ్ పొల్యూషన్ ఎగ్జిబిట్ ను శ్రీకృతి , హేమాన్ష్, ఫుడ్ ఫ్రమ్ ఫామ్ టు టేబుల్ ఎగ్జిబిట్ ను వై ఆద్య, ఖమ్మం సిటీ ఎగ్జిబిట్ ను బి. నిహాల్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ ఎగ్జిబిట్ ను కె దక్షిణ్య, జాహ్నవి, ఎర్త్వేవక్ అలారం ఎగ్జిబిటును ఎస్ శన్విక, పవర్ ప్లాంట్ ఎగ్జిబిట్ ను అనుష మేఘన, అర్జున్ దేవ్, స్మార్ట్ సిటీ ఎగ్జిబిట్ ను ఎం. ప్రణవ్ తదితర ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.





తొలుత స్మార్ట్ కిడ్జ్ ఇన్స్పైర్ ను యువ నాయకుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగేందర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సైంటిస్టులుగా ఎదిగి సమాజానికి సేవలు అందించాలని కోరారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల లో అంత పెద్ద ఎత్తున సైన్స్ ఎగ్జిబిషన్లో చిన్నారులు పాల్గొనడం అభినందనీయమని . పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం స్ఫూర్తిని ఇస్తుందని తెలిపారు. స్మార్ట్ కిడ్జ్ కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో గత 13 సంవత్సరాలుగా పాఠశాల విద్యార్థులతో సైన్స్ ఇన్స్పైర్ ను నిర్వహిస్తున్నామని విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి అంకితభావంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మోతారపు శ్రావణి సుధాకర్, పైడిపల్లి సత్యనారాయణ, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ ఇన్స్పైర్ ను విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తిలకించి చిన్నారులకు అభినందనలు తెలిపారు.



# ఉత్తర, దక్షిణ భారత దేశానికి అనుసంధానం ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ...

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
-కొత్త సంవత్సరంలో సంతోషదాకరమైన ట్రాఫిక్ ఫ్రీ నేషనల్ హైవే ప్రయాణం
-సంక్రాంతి నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి
-ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే, ఆర్.ఓ.బీ నిర్మాణ పనులను కలెక్టర్ తో కలిసి తనిఖీ చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తు లో తెలంగాణ రాష్ట్రం తో పాటు ఉత్తర భారతదేశం, దక్షిణ భారత దేశానికి అనుసంధానం చేసే ప్రత్యేక మార్గంగా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను, మున్నేరు బ్రిడ్జి వంతెన పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పై మంత్రి, అధికారులకు పపలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి సంక్రాంతి నాటికి పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు.ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి, రాజమండ్రి వరకు ఉపయోగపడుతుందని అన్నారు. ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు సంక్రాంతి నాటికి పూర్తియితే హైదరాబాద్ నుండి రాజమండ్రి వైజాగ్ వెళ్ళే వారు విజయవాడ వెళ్లకుండా ఖమ్మం దేవరపల్లి హైవే పై 150 కిలో మీటర్ల ప్రయాణం ఆదా అవుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిలో నేషనల్ హైవేలు ప్రగతి బాటలు వేస్తాయి మంత్రి ధీమా వ్యక్తం చేశారు.కొత్త సంవత్సరంలో సంక్రాంతి నాటికి ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.కొత్తసంవత్సరంలో కొత్త నేషనల్ హైవ్ పై ప్రయాణం సంతోషదాయకంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, 0పాల్గొన్నారు.





# డబుల్ బెడ్ నిర్మాణాలను పరిశీలించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లో నిర్మాణం పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ శనివారం స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను, నిర్మాణ పనుల పురోగతిని, ఎదురవుతున్న సాంకేతిక మరియు పరిపాలనా సమస్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ డబుల్ బెడ్రూం ఇండ్లు పేద ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమంలో భాగమని పేర్కొన్నారు. పనులు ఆలస్యం కావడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గారిని, అలాగే ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ ని తక్షణమే ఈ అసంపూర్తి డబుల్ బెడ్రూం ఇండ్లను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఉన్న లోపాలు, నిధుల సమస్యలు, కాంట్రాక్టర్ సంబంధిత అంశాలు తదితర విషయాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి, హౌసింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ తో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే, అవసరమైన చోట అదనపు నిధులు, సాంకేతిక సహాయం లేదా పరిపాలనా అనుమతులు అవసరమైతే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని మంత్రి సూచించారు. డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఖమ్మం నగరంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం సమర్థవంతంగా అమలయ్యేలా ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా మంత్రి భరోసా ఇచ్చారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**- పది రోజుల్లో అక్రిడిటేషన్ కార్డుల జీవో**

**- వచ్చే ఏడాది ఇళ్ల స్థలాల కేటాయింపు పై తీపి కబురు**

**- టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జర్నలిస్టుల చిరకాల వాంఛలైన అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే అనివార్య కారణాల వల్ల అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో మంత్రి ఫోన్ ద్వారా జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోబోయే కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా వివరించారు.

**- త్వరలో అక్రిడిటేషన్ కార్డులు**

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ తుది దశకు చేరుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రాబోయే పది రోజుల్లోనే దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (%+కా%) విడుదల చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

**ఇళ్ల స్థలాలపై స్పష్టత**

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇప్పటికే లోతుగా చర్చించామని మంత్రి పేర్కొన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, న్యాయపరమైన చిక్కుల వల్ల కొంత ఆలస్యమైందని అయితే వాటన్నింటినీ అధిగమించి వచ్చే ఏడాది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం తరపున తీపి కబురు అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యతని ఆయన ఉద్ఘాటించారు.

**సమిష్టిగా ముందుకు సాగాలి**

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘం నాయకులను, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అసోసియేషన్ బల్లోపేతం కోసం కృషి చేస్తా

**- ప్రధాన కార్యదర్శిగా ఆర్ఐ ప్రసాద్**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ స్టేట్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టెస్రా) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రూరల్ మండల తాసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ ఎన్నికయ్యారు. శనివారం ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో టీఎన్జీవోస్ అనుబంధ శాఖల అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అందులో భాగంగానే జిల్లా కమిటీ ఎన్నిక కావడం జరిగింది. ఈ కమిటీలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఆర్ఐ ప్రసాద్ తో పాటు అసోసియేట్ ప్రెసిడెంట్‌గా డీటీ రవీందర్, సంఘం జిల్లా కోశాధికారిగా మరో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ క్రాంతికి చోటు దక్కింది. ట్రెసా జిల్లా కమిటీలో చోటు దక్కించుకున్న పలువురు మండల అధికారులకు తాసీల్దార్ పి.రాంప్రసాద్ పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# జర్నలిస్టుల హక్కులు - భద్రతే టిడబ్ల్యూజేఎఫ్ (H- 2843) లక్ష్యం

**-ప్రెస్ క్లబ్ నుంచే సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, జీవన భద్రత, గౌరవాన్ని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ H-2843) ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు స్వచ్ఛందంగా తరలివచ్చి సంఘంలో చేరారు. ఈ సందర్భంగా టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ కేవలం యూనియన్ మాత్రమే కాదని, ఇది జర్నలిస్టుల కుటుంబమని అన్నారు. వృత్తిలో ఎదురయ్యే ఒత్తిళ్లు, అవమానాలు, అనిశ్చితి పరిస్థితుల్లో జర్నలిస్టులకు అండగా నిలవడమే సంఘ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇక్కడ వ్యక్తిగత ద్వేషాలు, రాజకీయ రంగులు లేవని, జర్నలిస్టుల సమస్యలే కేంద్రబిందువని పేర్కొన్నారు. ఇతర యూనియన్లలో ఉన్న జర్నలిస్టులకు భరోసా ఇస్తూ, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. రాబోయే రోజుల్లో అక్రిడిటేషన్, సంక్షేమ పథకాలు, జీవన భద్రత వంటి అంశాలపై నిర్మాణాత్మక ఉద్యమాలు, శాంతియుత పోరాటాలు చేపట్టేందుకు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, కందరబోయిన నాగకృష్ణ, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కుంభం రవికుమార్, ఈ. వెంకట రావు, ఎన్. స్వాతి, రాంబాబు, శిల్ప, శ్రీనివాస రావు, నక్క లక్ష్మయ్య, రామకృష్ణ, డి. రాంచందర్, బొల్లి రమేష్, పి. సంతోష్ కుమార్, గంటెల కుమార్, ఏ. వెంకట నరసింహారెడ్డి, గౌరవరపు జగదీష్, కొప్పు రావూరి రఘువీర్, కుక్కల నాగభూషణం, పర్సా వెంకట్ గౌడ్, దోర్నాల బాబు, షేక్ సిరాజుద్దీన్, ఇమ్మానుయేల్, ఎస్.కె. సొందు మియా, ఏ. మధు, కొండా శ్రీనివాస్, కరాటే వేణు తదితరులు పాల్గొని టిడబ్ల్యూజేఎఫ్ (%ఎ%-2843) కు సంఘీభావం ప్రకటించారు.

# ఆలయ నిర్మాణానికి రూ. 2లక్షల విరాళం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



పెనుబల్లి మండలం వంగ ముత్యాల బంజర్ లో పునర్నిర్మాణం చేపట్టిన శ్రీ సీతారామచంద్ర ఆలయ నిర్మాణానికి బంగారు భూమి డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంగా రవిశంకర్ రూ.2.లక్షలు విరాళం అందజేశారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్వతం గంగులు, గంధం దుర్గయ్య ,కిన్నెర ప్రసాద్ ,చార్ల సారయ్య ,పస్తం సంజీవ, కిన్నెర బాలాజీ, పర్తం సంజీవ, మోటం సింహాచలం తదితరులు పాల్గొన్నారు.


## PASSPORT MISSING

I, **Ruksana Begum Sayyed,**

D/o **Syed khaja valli,**

Address : Khammam Urban,

I Lost my Passport No:

**K1822621** in house shiffting.

If any one finding please inform to given mobile no:-

**9176297786**

# అసెంబ్లీ ఎన్నికల్లో కంటే పది రెట్లు ప్రలోభాలకు గురి చేశారు

**- సర్పంచ్ ల అభినందన సభ లో సండ్ర వెంకట వీరయ్య**

**- సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచి, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లకు ఘన సన్మానం**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**





ఈనెల 17 జరిగిన పంచాయతీ ఎన్నికలను అధికార పార్టీ ఓటర్లను అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువగా ప్రలోభాలకు గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడిందని విమర్శించారు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.శనివారం పట్టణ పరిధిలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో టిఆర్ఎస్ మద్దతుతో ఘన విజయం సాధించి, నూతనంగా ఎన్నికైన సర్పంచి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సండ్ర మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో 85 స్థానాల్లో పోటీ చేసి, 41 స్థానాల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారని, పంచాయతీల స్ఫూర్తితో రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం టిఆర్ఎస్ అభ్యర్థులు విజయ డంకా మోగించాలని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత సండ్ర వెంకటవీరయ్య నాయకులకు పిలుపునిచ్చారు.సత్తుపల్లి,వేంసూరు మండలాల్లో దాదాపు 15 పంచాయతీలు స్వల్ప తేడాతో ఓడిపోయామని, ప్రత్యర్థులు అసెంబ్లీ ఎన్నికలను తలపించే విధంగా ప్రవర్తించారని అది వారి దిగజారుడుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి పథకాలు తాము చెప్పిన అభ్యర్థిని గెలిపించకపోతే ప్రజలకు అందవని ఓటర్లను భయబ్రాంతులకు గురిచేశారన్నారు.స్థాయిని మరచి రెచ్చగొట్టే విధానం తో ప్రవర్తించారని గత 15 నెలలో ఇది ఎప్పుడూ లేదన్నారు.పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా అదరకుండా, బెదంకుండా పోరాటం చేశాం విజయం సాధించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా దన్యవాదాలు తెలిపారు.నియోజక వర్గంలో మేజర్ గ్రామ పంచాయతీ లలో మనమే గెలిచామని నాయకులి, కార్యకర్తల్లో ఉత్సహాన్ని నింపారు. గెలిచిన రెబల్స్ ను మా వాళ్ళు అంటూ కండువా కప్పారని ,గ్రామాల్లో ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రజాపాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. గెలుపొందిన సర్పంచి లు అందరూ ప్రజలకు సేవకులు గా ఉండాలని, ప్రజలకు మంచి చేయాలన్నారు. టిఆర్ఎస్ హాయంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నేతృత్వంలో దేశంలో 20 ఉత్తమ గ్రామ పంచాయతీలు ఎంపికైతే,అందులో 17 మన తెలంగాణ కే వచ్చాయన్నారు.గత రెండేళ్లు గా గ్రామ పంచాయతీ వ్యవస్థ కుప్పకూలి పోయిందని విమర్శించారు.కుంటుపడిన పంచాయతీ వ్యవస్థను మళ్ళీ పైకి తీసుకురాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని నూతన సర్పంచిలకి సూచించారు. ఈ సమావేశంలో సర్పంచిలు బొడ్డు రోజాలక్ష్మిశివబాబు, భాను ప్రకాష్, వడ్డంగి రవీంద్ర, సిరికొండ వంశీ, తోటకూర మదు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు ,మాజీ మున్సిపల్ చైర్మన్ కోసంపూడి మహేష్, సీనియర్ నాయకులు దొడ్డ శంకర్ రావు, చాంద్ పాషా, వల్లభనేని పవన్, గాదే సురేష్, తుంబూరు దామోదర్ రెడ్డి, కాల్నేని వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి పురుషోత్తం, మొరంపూడి ప్రభాకర్, మోరంపూడి ప్రసాద్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సర్పంచులకు ఘన సన్మానం

**- అభినందించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



17వ తారీకు జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచి విజయం సాధించిన సర్పంచ్, వార్డు మెంబర్లను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభినందించారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 9 మంది సర్పంచ్ లుగా విజయం సాధించారు. శనివారం సప్తపది ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో నూతన సర్పంచ్, వార్డు మెంబర్లను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాబోవు ఎన్నికల్లో ఇదే విధంగా పోరాడి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు పాలు పడ్డారని ఆరోపించారు. అయినా భయపడకుండా బిఆర్ఎస్ కార్యకర్తలు పోరాడి విజయం సాధించారని కొనియాడారు. పెనుబల్లి మండల కేంద్రం నుండి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించిన కోటగిరి సుధాకర్ బాబుని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఓటమి చెందిన అభ్యర్థుల పోరాట పటిమను కొనియాడారు. పార్టీ కోసం అండగా నిలబడి పోరాడిన బిఆర్ఎస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సుధాకర్ బాబు, కనకాల వెంకటరావు, చెక్కిలాల మోహన్రావు, చెక్కిలాల లక్ష్మణరావు, లక్కినేని అలేఖ్య, నీలాద్రి బాబు, లక్కినేని వినీల్, లగడపాటి శ్రీను, మందడపు అశోక్, ఎలమర్తి శ్రీనివాసరావు, గోదా చెన్నారావు, చింత నిప్పు శ్రీను, తేజ తావు నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్యాన అవగాహన ప్రదర్శన

**- నేడు ప్రపంచ ధ్యాన దినోత్సవం.**

**- ప్రతిరోజు ధ్యానం చేస్తామని ప్రతిజ్ఞ.**

**- పాల్గొన్న ధ్యాన సంస్థలు, విద్యార్థులు, స్వచంద సంస్థలు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ప్రపంచ ధ్యాన దినోత్సవం (డిసెంబర్ 21) పురస్కరించుకొని శనివారం సత్తుపల్లి లో ఆధ్యాత్మిక సంస్థలు, విద్యాసంస్థలు, స్వచంద సంస్థలు ఆధ్వర్యంలో ధ్యాన అవగాహన ప్రదర్శన పెద్ద ఎత్తున జరిగింది. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి పాత సెంటర్ వరకు ఈ ప్రదర్శన జరిగింది. అనంతరం ప్రపంచ ధ్యాన దినోత్సవ ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రతిరోజు ధ్యానం చేస్తానని, మనసు ప్రశాంతంగా, సానుకూలంగా ఉంచుతామని,భావోద్రేకాలను నియంత్రించుకుంటానని, శాంతి, సామరస్యం తో ఆరోగ్య కరమైన జీవితం గడిపేందుకు కృషిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు.సప్తరుషి మార్క్ బా పిరమిడ్ ధ్యాన మందిరం,




రామచంద్ర మిషన్, రామ కృష్ణ యోగ సమితి, బ్రహ్మ కుమారిస్, సత్య సాయి సేవ సమితి , సత్తుపల్లి లయన్స్ క్లబ్ తదితర ఆధ్యాత్మిక సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ధ్యానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం2024 సంవత్సరం నుంచి డిసెంబర్ 21 న ధ్యాన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం సత్తుపల్లిలో అవగాహన ప్రదర్శన జరిగింది. అనంతరం జరిగి సమావేశంలో ధ్యాన, ఆధ్యాత్మిక ప్రముకులు మాట్లాడుతూ...ధ్యానం మనసును శాంతింపజేసి, ఏకాగ్రతను పెంచుతుందని ,ఒత్తిడి తగ్గుతుందని,ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుఇదనీ పేర్కొన్నారు.నేడు గడిపాడు రోడ్లో గల పిరమిడ్ ధ్యాన మందిరంలో అన్ని ఆధ్యాత్మిక సంస్థల చే ధ్యాన కార్యక్రమాలు జరగనున్నట్లు పేర్కొన్నారు.

# యాప్ ద్వారా యూరియా బుకింగ్

**-ఏఒ ఏవిఎస్ ప్రసాద్ రాజు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



రైతులు యూరియాను బుకింగ్ చేసుకునే యాప్ ను ప్రవేశ పడుతున్నట్లు వ్యవసాయ శాఖ మండల అధికారి ఏవిఎస్ ప్రసాద్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా అయన పేర్కొంటూ..రబీ సీజన్లో యూరియా కోసం అనవసర రద్దీ నివారణ, ఆందోళన నివారించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే మొబైల్ యాప్ను ప్రవేశపెడుతున్నారు. డిసెంబర్ 20 నుండి ఈ యాప్ ప్రారంభం కానుందని అయన తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు సమీప డీలర్ల వద్ద జిల్లా వ్యాప్తంగా యూరియా లభ్యతను తెలుసుకోవచ్చు. అవసరమైన యూరియా పరిమాణాన్ని ముందుగానే బుక్ చేసి, అనుకూలమైన డీలర్ను ఎంపిక చేసుకునే సౌకర్యం కల్పించారు.బుకింగ్ పూర్తైన అనంతరం రైతులకు బుకింగ్ ఐడి అందిస్తారు. ఈ ఐడి ఆధారంగా యూరియాను పొందవచ్చు.పంట రకం సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా పరిమాణం లెక్కించబడుతుందని ఆధార్ ధృవీకరణతో పాటు భూమి యజమాని వివరాలు సమర్పించి భూమి కలిగిన రైతులు కౌలు రైతులు కూడా ఈ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే అవకాశం కల్పించబడింది. రైతులకు సమస్యలు ఎదురైతే వ్యవసాయ విస్తరణ అధికారులు ద్వారా ఏర్పాటు చేసిన హెల్ప్లైన్ ద్వారా సహాయం పొందవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా ఆందోళనతో కొనుగోళ్లు నివారించి, న్యాయమైన పారదర్శక యూరియా పంపిణీని నిర్ధారించడం, నిజమైన సాగుదారులకు మాత్రమే యూరియా సరఫరా చేయడం సమతుల్య ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పెనుబల్లి మండలం ఏఒ ప్రసాద్ రాజు తెలిపారు.

# నిరుపేద విద్యార్థులకు ఎల్లప్పుడూ మా కుటుంబం అండగా ఉంటుంది

**-వైరా ఎస్సై రామారావు**

**-తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు యూనిఫామ్ ల అందచేసిన ఎస్సై రామారావు**

**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి గ్రామానికి చెందిన తమ తల్లిదండ్రులైన కీ. శే పుష్పాల జగన్నాధం బి ఇందిరమ్మల జ్ఞాపకార్థం వైరా ఎస్ఐ పుష్పాల రామారావు కుటుంభ సభ్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు( ఏకరూప దుస్తులు) ఉచితముగా అందించారు... వైరా ప్రభుత్వజూనియర్ కళాశాల లో ప్రధమ, ద్వితీయ సంవత్సరము చదువుతున్న 70 మంది నిరుపేద విద్యార్థులకు 50 వేలతో ఏకరూప దుస్తులు ( యూనిఫామ్ ) కొని వారికి అందచేశారు..ఈ సందర్భంగా ఎస్ ఐ పి రామారావు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ నవీన జ్యోతి తమ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు కావాలని విజ్ఞప్తి చేయగా మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సేవ కార్యక్రమాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలములో నిర్వహిస్తున్నామని అందులో భాగముగా ఈరోజు వైరా లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు తమ కుటుంభ సభ్యుల ఆధ్వర్యములో అందించామని, ప్రభుత్వ, పాఠశాలలో, కళాశాలలో చదివే నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ఎల్లప్పుడూ తమ కుటుంబము అండగా ఉంటుందని విద్యార్థులు కష్టపడి చదివి మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భముగా తాము అడిగిన వెంటనే పేద విద్యార్థులకు యూనిఫామ్ లు అందించిన వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు కు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీన జ్యోతి అధ్యాపకులు, విద్యార్థులు, పేరెంట్స్ కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సింగ్ వృత్తి పవిత్రమైనది... బాధ్యతతో నిర్వహించాలి

-డి.సి.హెచ్.ఎస్. డా,జి. రవిబాబు..

-40 మంది జీఎన్ఎం కోర్సు పూర్తి చేసిన విద్యార్థినిలు

- క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఉద్యోగావకాశాలు..

-డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు.





**భద్రాచలం ఆర్ సి సూర్యా (మేజర్ న్యూస్)-**

భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కళాశాలలో నేడు థ్యాంక్స్ గివింగ్ మరియు ఫేర్వెల్ కార్యక్రమాన్ని జీఎన్ఎం నర్సింగ్ విద్యార్థినిలు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి డా,జి. రవిబాబు, జిల్లా కో-ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకిత భావంతో విధులు నిర్వహించాలని తెలిపినారు. అనంతరం కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ జీఎ పూర్తి చేసిన 40 మంది విద్యార్థులకు ప్రఖ్యాతి చెందిన భాస్కర మెడికల్ కాలేజ్ ఆఫ్ హాస్పిటల్. మరియు వెల్నెస్ హాస్పిటల్ హైదరాబాద్లో క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపినారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థినులు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో నైపుణ్యత పెంచుకుని, విదేశాల్లో సైతం ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించినారు. అనంతరం ఎంపికకు తోడ్పడిన అధ్యాపకులను అభినందించినారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మేము మారుమూల గ్రామాలలో చదివి అతి పేద కుటుంబాల నుండి వచ్చామని, నేడు కార్పోరేట్ హాస్పిటల్స్లో ఉద్యోగ అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యం వారికి భాస్కర మెడికల్ కాలేజ్ ఆఫ్ హాస్పిటల్, వెల్నెస్ హాస్పిటల్ హైదరాబాద్ మేనేజ్మెంట్లకు ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డా౹ఎంబి. సుబ్బరాజు, డా.యం.వి.కోటిరెడ్డి, ఎస్.ఎన్.వి.రామారావు, డా,ఆర్, చైతన్య, డా, పి.రాజశేఖర్, డా,జి.వి.వి. సుదర్శనరావు, డా,వి. జయ భారతి, డా,వై. రాజశేఖర్ రెడ్డి, మారుతి కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదింటి మహిళలకు వంటగ్యాస్ సిలిండర్ రూ 500 లకే హామీ మాయం

**-అల్లాడి జయరాజు.**



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-**

స్థానిక ఏఎంసీ కాలనీలో దళిత ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యిందని, పేదంటి మహిళలకు రూ 500కి వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామని ఇచ్చిన హామీ పథకం హామీగానే మిగిలింది అని అన్నారు. పేదల సంక్షేమం కోసం ఏర్పడ్డ ప్రభుత్వం పేదలను మరింత పేదలుగా చేస్తోందని ఆయన అన్నారు. గ్యాస్ ధరలు రోజు, రోజు కు పెరుగుతుంటే పేద మహిళలు పాత రోజు లానే కట్టెల పొయ్యినే నమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు, అధికారులు పేద మహిళల కష్టాలు అర్దం చేసుకొని పేద మహిళలకు ఇస్తామన్నరూ 500 కి వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో పేద మహిళలకు అండగా దళిత ప్రజా సంఘం అధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యేసు, శాంతి,కనక రాజ్,రాజు, శ్యామ్, పర్ల రామకృష్ణ, నరేష్, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

# ఉంద్రు-శ్యాంబాబు వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

-ఏసుక్రీస్తు జననం ఈ విశ్వానికి శాంతి మార్గం

-ఏసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించాలి

-డాక్టర్ కాపా మురలీకృష్ణ నూతి సత్యనారాయణ






**వైరా సూర్య ఆర్ సి ః**

వైరాలో లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం లయన్స్ కంటి హాస్పటల్ నందు ఉంద్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతులు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురలీకృష్ణ విచ్చేసి వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు జననం ఈ విశ్వానికి శాంతి మార్గమని శత్రువుని సైతం ప్రేమించమని చెప్పిన యేసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించారని కుల మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ కిస్మస్ అని ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా చేసుకునే ఈ పండుగ ప్రేమా శాంతి సోదర భావం పెంపొందిలా జరుపుకోవాలని అన్నారు ప్రపంచం లోనిక్రైస్తవులందరూ క్రిస్మస్ కోసం ఎదురుచూస్తున్న రోజులివి కాంతిని ఆరాధించడమే క్రిస్మస్ బైబిల్ ప్రకారం విశ్వంలో మొదటి జన్మించినది కాంతి ఆ కాంతిని నేనే అని క్రీస్తు ప్రకటించాడని వారు తెలిపారు మనిషిని మనిషి ప్రేమించాలి కరుణతో ప్రవర్తించాలని త్యాగబుద్ధితో నడవాలని మానవతతో మెలగాలని ఆయన ప్రబోధించాడని తెలిపారు మానవులకు ఏది చేయాలని బోధించాడు దాన్ని ఆచరించాడని చివరికి సాధారణంగానే మరణించాడని వారు తెలిపారు పండుగ కాంతులు జీవితంలో నిండాలంటే మనలో క్రీస్తును నింపుకోవాలని వారన్నారు. ఈ సందర్భంగా ఉంద్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో 150 మంది పేద వృద్ధులకు వితంతువులకు దుప్పట్లను పంపిణీ చేశారు నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందించారు తొలుత ఫాస్టర్ రెవరెండ్ వివిఎన్ లాజరస్ యపప్రాస్ పాస్టరేట్ చైర్మన్ సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చి నిర్వాహకులు బోధన చేసి కేక్ కట్ చేసి అందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు క్లబ్బుల సెక్రటరీలు కోశాధికారులు చెరుకూరి శ్రీనివాసరావు గంగవరపు కిషన్ ఉయ్యూరి రామకృష్ణ గద్దె నీరజ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత జాల మహాలక్ష్మి మరికంటి రాంగోపాల్ జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు రంగా జనార్దన్ రావు గుమ్మ రోశయ్య తదితరులు పాల్గొన్నారు

# కష్టపడే వారికి పదవులు తుమ్మల





**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఇటీవల నియమితులైన నాగండ్ల దీపక్ చౌదరి శనివారం పదవీ స్వీకారం చేశారు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల పార్టీకి అంకిత భావంతో సేవలు చేస్తూ కష్టపడే వారికి పదవులు వస్తాయని అన్నారు.ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం బీజేపీ దేశ ద్రోహమే. తుపాకీ తూటాలకు బలై హే రామ్ అంటూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క గ్రామ పంచాయతీ లో బీజేపీ నీ గెలిపించకుండా తీర్పు ఇచ్చిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు పార్టీలో ఉండి పదవిలో ఉంటూ కాంగ్రెస్ కు నష్టం చేసే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కొందరు నేతల వల్ల కొన్ని గ్రామాల్లో ఓటమి పార్టీ కోసం కష్టపడే వారికి ప్రాధాన్యం ఉంటుంది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారు .సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు మద్దతుగా పంచాయితీ ఫలితాలు ఖమ్మం లో ఆ అరాచకం అవినీతి వేధింపు రాజకీయాలు లేకుండా ప్రశాంతమైన ఖమ్మం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీనీ ఏమి ఆశించారో నిజమయ్యేలా ప్రజా పాలన ప్రభుత్వం చేస్తుందన్నారు కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణగౌడ్ మాజీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య తదితరులు పాల్గొన్నారు.





## నూతనముగా ఎన్నికయిన రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తుంబురూ సునీల్ రెడ్డి, ప్రసాద్ లకు శుభాకాంక్షలు తెలియజేసిన టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గం

# పది రోజుల్లో అక్రిడిటేషన్లు..

- విధి విధానాలు ఖరారు చేస్తున్నాం..
- ఈ సంవత్సరం అక్రిడిటేషన్ల ప్రక్రియ
- కొత్త సంవత్సరం ఇంటి జాగలపై తీపి కబురు
- టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- జర్నలిస్టులకు మాది అనుకూల ప్రభుత్వం.. ఎమ్మెల్యే మట్టా రాగమయి
- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక, అధ్యక్ష, కార్యదర్శులుగా ఖదీర్, శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా సాగర్ దువ్వ



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :**
జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియ మరో పదిరోజుల్లో ప్రారంభిస్తామని రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం చివరికి అక్రిడిటేషన్ల ప్రక్రియ, వచ్చే ఏడాది జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపుపై తీపి కబురు చెబుతామని స్పష్టం చేశారు. ఖమ్మంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్లో శనివారం నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా మహాసభలను ఉద్దేశించి ఆయన ఫోన్ లో మాట్లాడారు. మహాసభలకు హాజరయ్యేందుకు బయలుదేరిన మంత్రికి సీఎం కార్యాలయం నుంచి ఆకస్మిక పిలుపు రావడంతో హైదరాబాద్ వెళ్లారు. అనివార్య కారణాలవల్ల రాలేక పోతున్నందుకు మన్నించాలని జర్నలిస్టులను కోరిన మంత్రి..తన సందేశాన్ని ఫోన్ ద్వారా వినిపించారు. అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, వచ్చే పదిరోజుల్లో దీనికి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేస్తామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. అందువల్ల ప్రత్యామ్నాయ పద్ధతుల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కొత్త సంవత్సరం ఆరంభంలో ఇండ్ల స్థలాల విషయమై తీపి కబురు అందిస్తామని చెప్పారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకత్వానికి అభినందనలు తెలిపారు.

**జర్నలిస్టులకు అనుకూలంగా ఉంటాం**

= సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అనుకూలంగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. తన నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని తెలిపారు.

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి..**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకుడు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి కృషితో జర్నలిస్టులకు మంచిరోజులు రానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజానికి జర్నలిస్టులు చేసే సేవ మహోన్నతమైనదని, తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి ప్రదీప్ అన్నారు. పత్రికలు, చానళ్ల ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని, ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులు సమస్యల వెలికితీయడంలో ముందున్నారని కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ అన్నారు.

**భారీ బైక్ ర్యాలీ..**

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాసభల సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సంఘం లోగోతో కూడిన జెండాలను చేతబట్టి, డప్పులదరువులో అమరవీరుల స్థూపం వద్ద ఈ ర్యాలీని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య జెండా ఊపి ప్రారంభించారు. పాత బస్టాండ్, వైరా రోడ్, అంబేద్కర్ సెంటర్ మీదుగా ఇల్లెందు రోడ్ నుంచి శ్రీశ్రీ సర్కిల్ మీదుగా ఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్ కు చేరుకుంది. ఈ సందర్భంగా మార్గమధ్యలో అంబేద్కర్, శ్రీశ్రీ విగ్రహాలకు యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నివాళులర్పించారు. ఈ మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి ఈ చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ రాజశేఖర్, బుడిగె రఘు యూనియన్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.





**జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఖదీర్, శ్రీనివాస రెడ్డి**

ఈ మహాసభల్లో భాగంగా టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా సయ్యద్ ఖదీర్, కార్యదర్శిగా కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, కోశాధికారిగా తేనె వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ గా సాగర్ దువ్వ, సహాయ కార్యదర్శులుగా జక్కంపుడి కృష్ణ, కూరాకుల గోపి, నాగుల్ మీరా, ఈసీ మెంబర్లుగా కొత్త యాకేష్, నూకల రామచం ద్రమూర్తి, అయ్యప్ప, అంజయ్య, జీ వెంకటేశ్వర్లు, ఎస్కే జానీపాషా, మేడా సంపత్, చల్లా నర్సింహారెడ్డి, కే సుధాకర్, సయ్యద్ అంజాద్, మోహన్ రావు, బీ వెంకటేశ్వర్లు, అచ్చిరెడ్డి, నాగిరెడ్డి, మేకల రమేశ్, కరుణాకర్ రెడ్డి, చంద్రశేఖర్ ఉన్నారు. స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా బాలకృష్ణ, నాగేందర్ రెడ్డి, మధుశ్రీ ఎన్నికయ్యారు. తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా, అధ్యక్ష కార్యదర్శులుగా ఆవుల శ్రీనివాస్, రవికిరణ్ కెమెరామెన్ విభాగం అధ్యక్షునిగా ఫయాజ్, కార్యదర్శిగా గణేష్ ఖమ్మం నగర అధ్యక్ష, కార్యదర్శులుగా తురుగ రామచంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ గా వీసారపు అంజయ్య, భారతి జాయింట్ సెక్రటరీ గా రామకృష్ణ నాయక్, ఈసీ మెం బర్లుగా శివారెడ్డి ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా పల్లా కొండ ల్ రావు, కందికొండ శ్రీనివాస్, బోయినపల్లి అంజయ్య, ఎన్నికయ్యారు.



# టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం, ఖమ్మం జిల్లా ఏకగ్రీవ ఎన్నిక





**ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్**

శనివారం ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్,వైద్య విధాన పరిషత్,డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో పని చేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ యూనియన్ కోశాధికారి వల్లపు వెంకన్న ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథి గా విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు ఉన్న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులకు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఇట్టే కిరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో కేడర్లు, మహిళా ఉద్యోగులు ఉన్న అధిక సంఖ్యలో ఉద్యోగులను కలిగిన వైద్య ఆరోగ్యశాఖలో సమస్యలు కూడా ఎక్కువగా ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారానికి టిఎన్జిఓస్ యూనియన్ ద్వారా కృషి చేస్తామని తెలియజేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెడికల్ డిపార్ట్మెంట్ కి చెందిన వారు ఉండటం డిపార్ట్మెంట్లోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందు ఉండే జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు కి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్. ఎస్. జైపాల్, టిఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, లలిత కుమారి, సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్ర శేఖర్, రాధికా రెడ్డి, సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, మహిళా విభాగం కన్వీనర్ బి వి సుబ్బమ్మ టీఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి,వివిధ యూనిట్స్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద పుల్లయ్య, జాబిశెట్టి శ్రీనివాసరావు,గుర్రం శ్రీనివాసరావు అనంత రాములు, నెల్లూరి రవి, ముఖీద్ టీఎన్జీవోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూతన టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం, ఖమ్మం జిల్లా బాధ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికైన అభ్యర్థుల పేర్లు అధ్యక్షుడు సిహెచ్ .సైదులు కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. కార్యదర్శి ఎన్. లావణ్య ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు. అసోసియేట్ అధ్యక్షులు వై. విజయశ్రీ ఉపాధ్యక్షుడు-%× %జి. లక్ష్మీనర్సయ్యఉపాధ్యక్షుడు బి. వీరన్న ఉపాధ్యక్షురాలు (మహిళ) ఎన్. ఉమ సంయుక్త కార్యదర్శి జి. కృష్ణ సంయుక్త కార్యదర్శి టి. సాయికృష్ణ సంయుక్త కార్యదర్శి (మహిళ) డి. పద్మ కార్యాలయ కార్యదర్శి ఎ. సుజాత ,క్రీడా కార్యదర్శి ఎం. పద్మ ,కోశాధికారి పిరంగి. శ్రీను ఎ,ప్రచార కార్యదర్శి బి. మంగీలాల్,ఆర్గనైజింగ్ కార్యదర్శికె. నాగేశ్వరావు ,,ఈ.సి సభ్యుడు యం. శివ, ఈ.సి సభ్యుడు డి. దుర్గా ప్రసాద్ ,ఈ.సి సభ్యురాలు బి. జయశ్రీ,ఈ.సి సభ్యురాలు (మహిళ) యస్.శ్యామల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# నాచారం రోడ్డుకు మహర్దశ

**-మంత్రి తుమ్మల చొరవతో నాచారం నుంచి జూలూరు పాడు రోడ్డుకు 43 కోట్లు మంజూరు**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం జిల్లాలో ప్రసిద్ధి చెందిన నాచారం వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్ళే భక్తులకు రవాణా సౌకర్యం మెరుగు పరిచేలా మంత్రి తుమ్మల చొరవతో ప్రభుత్వం రహదారి విస్తరణకు 43 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు మంజూరు చేశారు..... నాచారం ఒంటి గుడిసె మీదుగా జూలూరుపాడు వరకు పీ.డబ్ల్యూ.డి రోడ్డు ను వెడల్పు చేస్తూ నాచారం వెంకటేశ్వర స్వామి ఆలయానికి అనుసంధానించే రోడ్డును ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం చేసేందుకు పరిపాలన అనుమతులు ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.....నాచారం వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండేలా రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి నాచారం గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాటేపల్లిని పరామర్శించిన జాబిశెట్టి



**కల్లూరు డిసెంబర్20 (సూర్య న్యూస్)** కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ క్నికుమార్ బిఆర్ఎస్ నాయ కులు జాబిశెట్టి హాస్పిటల్ అధినేత జాబిశెట్టి శ్రీనివాస రావు, లింగాల గ్రామ కాంగ్రెస్ నాయకులు కృష్ణ అర్జున్ రావు శనివారం పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని, ఆరోగ్యానికి సంబంధించిన తగు సూచనలు సలహాలు ఇచ్చి త్వరగా కోలుకోవాలని కోరారు.

## భీమవరం సర్పంచిని పరామర్శించిన సండ్ర



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్** భీమవరం సర్పంచ్ వంట్ల రమేష్ ను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం పరామర్శించారు. రమేష్ తండ్రి వెంకటేశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మరణించారు. వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా శబరిమలై వెళు తుండగా కారు ప్రమాదానికి గురై గాయపడిన గరిగంటి రవి, తోట ధర్మారావు లను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఇనకళ్ళ సత్యనారాయణ, గరిగంటి రాంబాబు, ఉప సర్పంచ్ కొండపల్లి రాంబాబు తదితరులు ఉన్నారు

## సర్పంచ్‌లను అభినందించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 20 )మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచ్‌లను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ శనివారం అభినందించారు. చీమలపాడు సర్పంచ్ మాలోత్ లలిత, దుబ్బతండా సర్పంచ్ ఆంగోత్ మత్రు లు శనివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను కలిశారు. సర్పంచ్‌లను శాలువకప్పి సన్మానించారు. గ్రామాభివృద్ధి దృష్టి పెట్టి ప్రజాభిమానాన్ని చూరగొనాలని సూచించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు..!





**కూసుమంచి/పాలేరు :సూర్య మేజర్ న్యూస్** రాజకీయం అంటే కేవలం పదవులు... అధికార దర్పం మాత్రమే కాదు.. అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ... తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది. శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది.



**అధికార హోదా మరచి..**

అంత్యక్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టారు. తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా పాడే మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు.

**- పాలేరు శోకసంద్రం...**


సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం మౌన రోదనతో నిండిపోయింది. వేలాదిగా తరలివచ్చిన జనవాహిని మధ్య అంత్యక్రియలు ముగిశాయి. “పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది” అని మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## క్యాన్సర్ పై అవగాహన సదస్సు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** ముందస్తు జాగ్రత్తలు వలన క్యాన్సర్ ను నివారించవచ్చునని కామేపల్లి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందన అన్నారు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ జనరల్ గా క్యాన్సర్ లో రొమ్ము క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ వలన చాలా మరణాలు సంభవిస్తున్నాయి. వీటిని అరికట్టుటకు ముఖ్యంగా బాలికలకు 14 సంవత్సరాలు దాటగానే 15 సంవత్సరం లోపల హెచ్ పి వి వ్యాక్సిన్ ఇవ్వడం వలన ఆడపిల్లల్లో వచ్చే గర్భాశయ మూక ద్వారా క్యాన్సర్ ను అరికట్టవచ్చును. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందన, డాక్టర్ శిరీష గారు, హెచ్ఈఓ కే వెంకటేశ్వర్లు, సూపర్వైజర్స్ జి శ్రీనివాస్, నరేంద్రనాయక్, రాధాకృష్ణ హెచ్ వి లక్ష్మి హెల్త్ అసిస్టెంట్ తిరుమలయ్య మరియు ఆసుపత్రి సిబ్బంది అందరూ పాల్గొన్నారు

## విల్లో వుడ్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు





**కల్లూరు డిసెంబర్ 20 ( సూర్య న్యూస్)** విల్లో వుడ్ కెమికల్ లిమిటెడ్(హార్వెస్టర్స్ డ్రీమ్) వారి ఆధ్వర్యంలో శనివారం కల్లూరు రైతు వేదిక నందు మండల పరిధి మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి విల్లో వుడ్ ప్రతినిధులు జిఎంఎం పరుచూరి శ్రీనివాసరావు,డిజిఎం పొన్నం సురేష్, ఆర్ఎం సాంబశివరావు, ఎస్ఏఎం పి శ్రీనివాస్ గాంధీ, ఎస్ ఓ ముక్కెర నరేంద్ర రెడ్డి పాల్గొని మామిడి తోటలకు ఏ టైంలో ఎంత మోతాదులో మందులు పిచికారి చేయాలో పూత రాలిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. పూత దశ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిందెలు రాలిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అదేవిధంగా విల్లో వుడ్ మందుల నాణ్యత గురించి రైతులకు తెలిపారు. మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో మామిడి రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేయండి

**సర్పంచ్ లను అభినందించిన ఏఎంసి చైర్మన్**





**కల్లూరు డిసెంబర్20(సూర్య న్యూస్)** గ్రామ అభివృద్ధి కి కృషి చేయాలని ఏ ఎం చైర్మన్ భాగం నీరాజ ప్రభాకర్ చౌదరి అన్నారు. డిసెంబర్17న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పేరువంచ,ముచ్చవరం సర్పంచ్ లు విజయం సాధించిన నిర్మలా మోహన్ రెడ్డి, శీలం కొటేశ్వరి జమలయ్య ను ఏ ఎం సి దంపతులు సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, ఇస్తున్న సంక్షేమ పథకాలే ఎన్నికల్లో గెలిపించాయని అన్నారు . ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారం తోగ్రామాన్ని అభివృద్ధి చేయాలని సర్పంచ్ లకు తెలిపారు. ఎన్నికలు తరువాత అందరం కలిసికట్టుగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**మర్లపాడు సర్పంచ్ రాచబంటి చిన్నకృష్ణ**



**కల్లూరు డిసెంబర్20(సూర్య న్యూస్):** మండల పరిధిలోని మర్లపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాచబంటి చిన్నకృష్ణ విజయం సాధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెర వేర్చుతాను అని అన్నారు. గ్రామంలో కావల్సిన మౌలిక వసతులు కల్పించడంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సీతారామరాజు,మాజీ సర్పంచ్ మోదుగు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా

### ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్



**అల్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** – స్థానిక ఎన్నికల్లో మర్కోడు గ్రామపంచాయతీ జిన్నెలగూడెం 9వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వగలబోయిన సతీష్ 82 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు వరుసగా 8 వార్డులు హవా చూపెట్టడంతో మర్కోడు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా సతీష్ ను ఎన్నికల కౌంటింగ్ రోజు కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఓ ప్రకటనలో సూర్య ప్రతినిధితో ఆయన తెలిపారు.

# దశదినకర్మలకు 50 కేజీల బియ్యం వితరణ



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ గ్రామానికి చెందిన నిట్ట దేవదాసు అనారోగ్యంతో బాధపడుతూ గత వారం రోజుల కింద మృతి చెందగా వారి దశదిన కర్మలకు స్థానిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థి వాసం సుస్మిత భర్త మండల కాంగ్రెస్ పార్టీ కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ ఆధ్వర్యంలో వారి బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ చేశారు. తదనంతరం దేవదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి భరోసాగా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటదని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అతహర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నులకతాటి శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టి.జి.ఎస్.పి.ఎఫ్. సిబ్బందికి బిఎల్ఎస్, సిపిఆర్ పై అవగాహన




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)** – టి.జి.ఎస్.పి.ఎఫ్, డీజీపీ స్వాతి లక్రా ఆదేశాల మేరకు టి.జి.ఎస్.పి.ఎఫ్ సిబ్బందికి బిఎల్ఎస్, సిపిఆర్ పై అవగాహన సదస్సును యూనిట్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.చంద్రశేఖర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎంహెచ్ఓల ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం స్థానిక కేటీపీఎస్–7వ దశ సిఐ సహకారంతో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ నందు ఈ అవగాహన కార్యక్రమం చేపట్టారు.డిఎంహెచ్ఓ డాక్టర్ తుకారం రాథోడ్, జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ మధు వరుణ్, మెడికల్ డిపార్ట్మెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ బి.ప్రసాదలు,వారి సిబ్బందితో కలిసి సిపిఆర్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఎస్ చంద్రశేఖర్ సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారిని రక్షించేందుకు సిపి ఆర్ విధానం ఎంతో సహకరిస్తుందని ప్రతి ఒక్కరు సిపిఆర్ చేయు విధానం నేర్చుకుని ఇతరులకు కూడా సిపిఆర్ పై అవగాహన కల్పిస్తే అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడవచ్చు అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ డి.కిరణ్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన చర్చి నిర్మాణానికి దాతలు చేయూత



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – టేకులపల్లి మండలంలోని పి .కొత్త తండ గ్రామపంచాయతీ పరిధిలోగల మాలపల్లి లో ఏర్పాటు చేస్తున్న నూతన చర్చి నిర్మాణానికి దాతలు చేయూత ఇచ్చినట్లు సంఘ నిర్మాతలు శనివారం తెలిపారు.సిఎస్ ఐచర్చి కి మాజీఎంపిటిసి. బానోత్ .సరోజినీ .రూ 5 వేలు, ఉప సర్పంచ్ మాలోత్ చంద్రకళ రూ 3వేలు విరాళంగా సంగస్థుల సమక్షంలో గ్రామ పెద్దలు అంతోటి జానకిరావుకు అందజేసినట్లు తెలిపారు.సంఘస్థులువారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముచ్చ .సుధాకర్ ,సంఘస్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి ప్రకటించాలి

### టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి ప్రకటించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు తక్షణమే పిఆర్సి ప్రకటించాలన్నారు.గత పిఆర్సి గడువు పూర్తయి చాలా కాలం గడిచినా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని పెరుగుతున్న ధరల సూచిక,గృహ వ్యయాలు విద్యాఖర్చులు ఉద్యోగ ఉపాధ్యాయుల జీవనాన్ని కుదిపేస్తున్నాయని అన్నారు. ఈమేరకు వేతనాలు పెరగక పోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు అప్పుల బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాజ్యాంగ ఆర్టికల్ 21 ప్రకారం గౌరవప్రదమైన జీవనం ప్రతి ఉద్యోగికి హక్కు విద్యాసంస్కరణలు,నూతన విధానాలు ఉపాధ్యాయులపై భారం పెంచుతున్నాయి కానీ వేతనాల్లో మార్పు లేదని ఎన్నికల ముందు ఇచ్చిన పిఆర్సి హామీలు అమలు కాకపోవడం ప్రజావిశ్వాసానికి భంగం కలుగుతుందని పెండింగ్లో ఉన్న డిఏ పిఆర్సి బకాయిలు ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కులు పిఆర్సి ఆలస్యం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయుల్లో తీవ్ర నిరాశ సంతృప్తి పెరుగుతోంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు ఉధృతం చేస్తారని స్పష్టం చేశారు.

# పదవి ఉన్నా .. లేకున్నా ప్రజల కోసం పనిచేస్తా

### మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యా నాయక్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – తనకు పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసం , ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని మాజీ సర్పంచ్ , తాజా ఎన్నికల్లో టేకులపల్లి సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయిన ఇస్లావత్ రెడ్యా నాయక్ అన్నారు. తనకు ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసాడు. ఈమేరకు శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 17న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నానని తెలిపారు . స్వంత పార్టీ లోని కొందరు వల్ల ఓడిపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి టేకులపల్లి పంచాయతీ ఉన్నప్పుడే నేను ఒకసారి, నా భార్య పార్వతి ఒకసారి సర్పంచ్ గా గెలిచామని గుర్తు చేశారు. మూడో సారి మా కుటుంబం నుంచి ప్రజలకు సేవా చేయాలనీ ప్రయత్నం చేశామని పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల ప్రజలకు తానూ ఎలాంటి అన్యాయం చేయలేదని , అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నానని స్పష్టం చేసారు. పంచాయతీ అభివృద్ధి విషయం లో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

# బిసి సంఘాల రాష్ట్ర జెఎసి కన్వీనర్ గా వెంకట్ గౌడ్ నియామకం శుభపరిణామం : ఎమ్మెల్యే కనకయ్య

**ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)** – ఇల్లందు ప్రాంత ప్రజా నాయకుడిగా ఎదిగిన మడత వెంకట్ గౌడ్ను బీసీ సంఘాల రాష్ట్ర కన్వీనర్గా నియమించడం శుభ పరిణామం అని ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య అన్నారు. శనివారం జరిగిన బీసీల ఐక్యవేదిక సభలో ఆయన మాట్లాడారు.బి సి లకు 42% రిజర్వేషన్ కల్పిస్తాం అనే నినాదానికి కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి గ కట్టుబడి ఉన్నారని, ఇల్లందు ప్రాంతం అంతా ఎస్సీ ఎస్టీ బీసీ జనాభా కలిసి జీవనం సాగిస్తుంటారని అన్నారు.ఈ ప్రాంతంలో అందరం కులమతాలకు సంబంధం లేకుండా బంధు వరసలతో పిలుచుకుంటు కలిసి మెలిసి ఉంటామని,ఈ జిల్లాలో మేము షెడ్యూల్ కులాలకు చెందిన ఎమ్మెల్యేలం అయినప్పటికి బీసీ లకు 42%రిజర్వేషన్ కల్పించే వరకు కేంద్రప్రభుత్వం పై ప్రభుత్వ పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.సదస్సుకు అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే కనకయ్య ని,బిసి సంఘంఅధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ను గజమాలతో సత్కరించిన జెఏసి నేతలు సత్కరించారు.ఇల్లందు మున్సిపాలిటి లో బీసీ సంఘాల అధ్వర్యంలోఏర్పాటు చేసిన సదస్సుకు బిసి సంఘాల రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి రాష్ట్ర బీసీ సంఘాల కన్వీనర్ గా నియమితులైన మాజీ మున్సిపల్ చైర్మెన్ వెంకట్ గౌడ్ ని అభినందించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించిన అధికారులు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**– టేకులపల్లి మండలం లోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు రైతు వేదికలో రైతులకు యూరియా బుకింగ్ యాప్ ను ప్రయోగాత్మకంగా ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్నపూర్ణ శనివారం తెలిపారు. రైతు వేదికలో ఆమె మాట్లాడారు.రైతులు తమకు అవసరమైనప్పుడు, మన జిల్లాలో వున్న ఏ దుకాణం నుండి అయినా, యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈ విధానం ద్వారా రైతులు ఇంటివద్దే ,యూరియా బుక్ చేసుకొని, డీలర్ వద్దకు వచ్చి తీసుకోవచ్చు అన్నారు.జిల్లాలోనిప్రతి రిటైల్ డీలర్ వద్ద, ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా సంచుల వివరాలను ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు.పట్టా భూమి యజమానులు, ఆర్ఓ ఎఫ్ ఆర్ పట్టదారులు, ఎన్ ఓ ఎన్ డి ఎస్ రైతులు,కౌలు రైతులుమాత్రమే చేయడానికి ,అర్హులు రైతులు బుకింగ్ కోసం ,పట్టా పాస్ బుక్ కు లింక్ అయిన మొబైల్ నెంబర్కు , ఒకసారి ఉపయోగించే పాస్వర్డ్ ఒటిపి పంపబడుతుందన్నారు. బుకింగ్ విజయవంత మైన తర్వాత రైతుకు, బుకింగ్ ఐడీవస్తుందన్నారు. ఐడీ తీసుకొని రైతు సెలెక్ట్ చేసిన డీలర్ వద్దకు వెళ్లాలన్నారు. రైతు సాగు చేసిన విస్తీర్ణం ఆధారంగా, బుక్ చేసుకొనే యూరియా సంచుల సంఖ్య ఆటోమేటిక్ గా ఉంటుందన్నారు.సాగు విస్తీర్ణం బట్టి వివిధ దశలు గా విభజించటం జరిగినదన్నారు.0 నుండి 1 ఎకరం వరకు 1దఫా, 1 నుంచి 5ఎకరాల కు 2దఫాలు ,5 నుంచి 20 వరకు 3 దఫాలు,20 ఎకరాలకు పైగా 4 దఫాలు ,దఫా, దఫాకు 15 రోజుల వ్యవధిలో కొనుగోలు చేసుకోవచ్చన్నారు. కేటాయించిన మొత్తం యూరియా ను, వివిధ డీలర్ వద్ద కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు.ఉదాహరణ కు 1 ఎ కారానికి 3సంచులు కేటాయించ బడితే ,మూడు వేర్వేరు డీలర్ల వద్ద ఒక్కో సంచి చొప్పున కొనుగోలు చేయచ్చునున్నారు.బుకింగ్ చేసిన తేదీ నుంచి 24 గంటల వరకు మాత్రమే, బుకింగ్ చెల్లు బాటు అవుతుందన్నారు. బుకింగ్ టైమ్ అయిపోతే మళ్ళీ బుకింగ్ చేసుకోవాలన్నారు. రైతులు. గమనించాలని కోరారు.

# క్రికెట్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)** – టేకులపల్లి మండలంలోని ప్రెగళ్ళ పాడులో యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్య ఆవిష్కరించినట్లు శనివారం క్రీడాకారులు తెలిపారు. ఉమ్మడి ప్రెగళ్ళ పాడు యూత్ ఆధ్వర్యంలో, నిర్వహిస్తున్నమస్తీ మైదాన్ క్రికెట్ కప్ 2026ను, సోదర భావంతో ఐకమత్యంగా క్రీడలు నిర్వహించుకోవాలని క్రీడాకారులకు ఎమ్మెల్యే సూచించారు.

# తండ్రి కష్టాన్ని చూసి పెరిగిన ఆ బిడ్డలు

**తండ్రి పడ్డ శ్రమకు సార్థకత చేకూరుస్తున్నారు**

**సామాన్య కుటుంబం నుండి వచ్చినప్పటికీ**

**ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.**





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** చుంచుపల్లి మండల పరిధిలోని ఎన్కే నగర్ భాధావత్ తండా గ్రామానికి చెందిన,భూక్యా రవి అందరూ ఆశ్చర్యపడేలా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కాగా భూక్య రవి తండ్రి కష్టాన్ని చూసి పెరిగిన ఆ బిడ్డలు ఆయన పడ్డ శ్రమకు స్వార్థకత చేకూరుస్తున్నారనడం లొ సందేహం లేదు. సామాన్య కుటుంబం నుంచి వచ్చినప్పటికీ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ వచ్చారు. అయితే సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తు , టీజీపీఎస్సీ ఫలితాల్లో సీనియర్ ఆడిటర్ ఉద్యోగాన్ని సాధించి తన సత్తా చాటారు.తండ్రి కష్టమే వారి విజయానికి పునాదిగా మారింది.రవి తండ్రి భూక్యా జగన్ తన పిల్లల చదువు కోసం ఎంతో కష్టపడ్డారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో కూడా పిల్లల విద్య విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు. తన పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన పడ్డ తపన నేడు ఫలించింది. ఒకే ఇంట్లో ఇద్దరు ఉన్నతాధికారులు జగన్ ఇద్దరు కుమారులు ప్రస్తుతం ఉన్నత హెూదాల్లో ఉండి తండ్రి పేరు నిలబెడుతున్నారు. పెద్ద కుమారుడు రవి ప్రస్తుతం సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్-2గా పని చేస్తూనే, పట్టుదలతో చదివి ఇప్పుడు టీజీపీఎస్సీ సీనియర్ ఆడిటర్గా ఎంపికయ్యారు.తమ్ముడు భరత్ కుమార్ , ఇప్పటికే సింగరేణి సంస్థలో డిప్యూటీ మేనేజర్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.సీనియర్ ఆడిటర్గా విజయం సాధించినప్పటికీ, రవి అసలు లక్ష్యం సివిల్ సర్వీసెస్.అత్యున్నత పదవులను చేపట్టడమే ధ్యేయంగా ఆయన తన ప్రిపరేషన్ను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, తన విజయానికి తండ్రి జగన్, తల్లి చంద్రకళ, భార్య శ్రీ కవిత, తమ్ముడు భరత్ కుమార్,మరదలు సంధ్య కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు అందించిన ప్రోత్సాహమే కారణమని కృతజ్ఞతలు తెలిపారు.

# 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ఎమ్మెల్యే కూనంనేనికి ఆహ్వానం





**తెలుగు మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎంఎల్ఏ**

**తెలుగు మహాసభలకు ఇదే మా ఆహ్వానం గజల్ కవి రాజేష్**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డాక్టర్ గజల్ శ్రీనివాస్ నిర్వహణలో తెలుగువారి అనురాగ సంగమంగా 2026 జనవరి 3 4 5 6 తేదీలలో గుంటూరులో అత్యంత వైభవోపేతంగా జరుగనున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభల గోడ పత్రికను శనివారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గజల్ కవి, తెలుగు మహాసభల కవి సమ్మేళన సమన్వయకర్త రాజేష్ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ని తెలుగు మహాసభలకు రావలసిందిగా కోరుతూ ఆత్మీయ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే తెలుగు మహాసభలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు తూముల శ్రీనివాస్, దూడల బుచ్చయ్య, మొహమ్మద్ ముస్తఫా, సయ్యద్ అబ్దుల్ నజీర్, రజిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కవి రాజేష్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో తెలుగు కవులు కళాకారులను ఒక వేదిక మీదికి తీసుకువచ్చే దిశగా డాక్టర్ గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఈ మహాసభలలో యువ అవధానులచే వేలాదిమంది విద్యార్థిని విద్యార్థులచే తెలుగు వైభవ సాంస్కృతిక ప్రదర్శనలు, హరికథా, బుర్రకథ, పద్య నాటకం, సాంఘిక నాటకం, జానపద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శాస్త్రీయ లలిత సంగీతం, చలనచిత్ర సంగీతం, కూచిపూడి, చలనచిత్ర నటులచే హాస్య కదంబరి, సాహితీ సదస్సులు, వీధి నాటకాలు, కవి సమ్మేళనాలు జరుగుతాయన్నారు. సంచార జాతుల కళాకారుల కార్యక్రమాలు, పురాతన నాణేల ప్రదర్శన, తెలుగు కార్టూన్ల ప్రదర్శన, ఆంధ్ర వైభవ చిత్రలేఖన ప్రదర్శన వంటి వాటిని కూడా ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంతేగాక లఘు,చలనచిత్ర ప్రదర్శనలు,తప్పెటగుళ్ళు, కోలాటాలు, పద్య శతకాల సామూహిక పఠనం వంటివి కూడా ఏర్పాటు చేశామన్నారు. అలాగే తెలుగు వెలుగుల శిల్పారామం, తోలుబొమ్మలాటలు వంటి అనేక సాహిత్య,సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఎన్నో ఎన్నెన్నో చారిత్రాత్మకమైన అంశాలపై జరుగునున్న మహాసభలకు అందరూ ఆహ్వానితులేనని ఈ మహాసభలలో ప్రతి ఒక్కరు పాల్గొనవచ్చని తెలిపారు.

# బిసి కులాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**పాల్గొన్న బీసీ కులాల జేఏసీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కన్వీనర్ వెంకట్ గౌడ్**





**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** బీసీ కులాల జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ లకు స్వాగతం పలుకుతూ స్థానిక బీసీ కులాల నేతలు పట్టణంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సుభాష్ నగర్ కరెంట్ ఆఫీస్ సెంటర్ నుండి బయలుదేరి జెకె కాలనీ, జగదాంబ సెంటర్ పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ ల మీదుగా ఏక్త హౌస్ సభ వేదిక వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా బీసీ నేతలు కొత్త బస్టాండ్ సెంటర్లో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సభా వేదిక వద్దకు వేలాదిగా ప్రజలు చేరుకొని బిసి లకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీసీ నాయకులు దండు సారయ్య, రామచందర్, రమేష్, రాజేందర్, రాజు , విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మెడికల్ షాపును ప్రారంభించిన సర్పంచ్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రమైన టేకులపల్లి బోడు క్రాస్ రోడ్డు సమీపంలో రవి మెడికల్ జనరల్ స్టోర్స్ షాప్ నుటేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టేకులపల్లిలో మెడకల్ షాప్ ఏర్పాటు చేయడం సంతోషకరమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజకీయవేత్తలు, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అండర్ 14బాలీబాల్ కు ఎంపికైన బొర్రా లోకేష్

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ కు చెందిన బొర్రా లోకేష్ అండర్ 14బాలీబాల్ కు ఎంపికైయ్యారు.కఠిన సాధన క్రమశిక్షణతో ఆటలలో రాణిస్తూ సెలక్షన్ సాధించిన యువకుడు ఎందుకు గ్రామస్తులు క్రీడాకారులు అభినందించారు. లోకేష్ మాట్లాడుతూ నేను నేషనల్ కు ఎంపికవడం వాలీబాల్ కోచ్ జి వాసు చాలా ప్రోత్సహించి ఎంపికకు ముఖ్య కారణం అయ్యారన్నారు.

# ప్రజలను నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి

**శేషగిరి నగర్ పంచాయితీ లో గెలుపొందిన అభ్యర్థులకు సత్కారం**

**అభినందన సభలో కూనంనేని, సాబీర్ పాష**




**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** రానున్న రోజుల్లో పేదవాడు వార్డు మెంబర్ గా, గ్రామ సర్పంచిగా గెలుపొందాలన్న కష్టతరమైనని ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తులు ప్రజా ప్రతినిధిగా గెలుపొందితేనే ప్రజలతోపాటు ఆ గ్రామాలకు కూడా మేలు జరుగుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధులకు శుక్రవారం కొత్తగూడెం క్లబ్ ఆవరణలో జరిగిన సన్మాన కార్యక్రమంలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులను సత్కరించిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. మండలం లొ మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన వారికి కొత్తగూడెం క్లబ్బులో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు , జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా , అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. ఈ సభలో శేషగిరి నగర్ నుండి బానోతు ధర్మ, శాంతిలను శాలువాతో సత్కరించడం జరిగినది. శేషగిరి నగర్ ప్రజలు ఎలాంటి కుట్రలకు కుతంత్రాలకు లోబడకుండా బలవంతం లేకుండా స్వచ్ఛందంగా బానోత్ ధర్మాని వార్డు నెంబర్గా గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇరవై ఒక్క ఓటు తేడా తో సర్పంచ్ పోవడం బాధాకరమని, అధికారికంగా గెలవకపోయినా అనధికారంగా గెలిసింది సమస్యలపై పోరాడే వ్యక్తులేనని పేర్కొన్నారు. అయితే వెన్నుపోటు పొడిచి గెలవడం గొప్పకాదని, ప్రజల ఆధార అభిమానులతో గెలవడం గొప్పని, ఓటు అనేది స్వతంత్ర హక్కు, ఆ ఓటు ఎవరు ఎవరికి వేశారు అనేది వారి అంతరాత్మలకు తెలుసునన్నారు. ఎంత మాయ మాటలు చెప్పి, కన్ఫ్యూజ్ చేసిన ఆదరభిమానాలతో 250 ఓట్లు రావడం విశేషమన్నారు. అయినా 20 ఓట్ల తేడాతో గెలుపొందిన సర్పంచ్ రాలేక పోవడం బాధాకరమేనన్నారు. రానున్న రోజుల్లో పేదవాడు వార్డ్ నెంబర్ గా సర్పంచ్ గా గెలవాలంటే కష్టతరమే డబ్బున్న వాళ్ళకే పట్టం కట్టే ఈ సమాజంలో బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతా అనే పరిస్థితులు మరలా వచ్చే ప్రమాదం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలు మారితేనే సమాజం మారుతుందిని,మా మీద నమ్మకంతో ఆధార అభిమానాలతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాస్, లక్ష్మీపతి, కరిష రత్నకుమారి,మాలోత్ ధర్మ, అంబేద్కర్, బాబురావు, మహేష్,, ఉపేందర్,రామస్వామి, రేణిగుంట్ల లక్ష్మి,శాంతి, కణితి నాగమణి,బుజ్జమ్మ, గుంటి సునీత, కళ్యాణి, మాలోతు అమల,తదితరులు పాల్గొన్నారు.